Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 175 విశాఖపట్నం, 23 ఏప్రిల్ 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

# వాణిజ్య బంధం బలోపేతంపైనే దృష్టి

- ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చించిన ప్రధాని మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్
- ఒప్పందం పురోగతిపై సంతృప్తి వ్యక్తంచేసిన ఇరు నేతలు
- తొలుత వాన్స్ కుటుంబానికి తన నివాసం వద్ద సాదరస్వాగతం పలికిన ప్రధాని



**న్యూఢిల్లీ:** అగ్రరాజ్యాధినేత ట్రంప్ ఆదేశాలతో అమెరికా ప్రభుత్వం భారత్‌పై సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ట్రంప్‌కు కుడిభుజం, ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా హస్తనకు విచ్చేసిన వాన్స్ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిశారు. సతీమణి ఉషా చిలుకూరి, పిల్లలు ఇవాన్, వివేక్, మీరాబెల్‌లతో కలిసి 7, లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని మోదీ అధికారిక నివాసానికి వాన్స్ విచ్చేశారు. అక్కడ వీళ్ల కుటుంబానికి మోదీ సాదర స్వాగతం పలికారు. స్వయంగా కారు దాకా వచ్చిన మోదీ.. వాన్స్ కారు దిగి దగ్గరకు రాగానే ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. వాన్స్ వెంట వచ్చిన కుమారులిద్దరినీ సరదాగా పలకరించారు. వారిని ...(మిగతా 2లో)

# పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలపై నేడు కీలక సమావేశం

పోప్ అంతిమ సంస్కారాలకు సంబంధించి నేడు వాటికన్ సిటీలో అత్యంత కీలక సమావేశం జరగనుంది

హాజరుకానున్న రోమ్‌లో ఉన్న కార్డినళ్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై నేడు కీలక కార్డినళ్ల సమావేశం జరగనుంది. ఇటలీ కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఇది మొదలుకానుంది. రోమ్‌లో అందుబాటులో ఉన్న కార్డినళ్లు మొత్తాన్ని ఇప్పటికే ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఇందులో పోప్ ఫ్రాన్సిస్ భౌతిక ...(మిగతా 2లో)



# ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్

**హైదరాబాద్:** ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయ్యారు. ముంబయి నటి జత్వానీకి వేధింపుల కేసులో ఏపీ సీఐడీ అధికారులు ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. వైకాపా హయాంలో ఆంజనేయులు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. మాజీ సీఎం జగన్‌కు ఆయన అత్యంత విధేయుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం పీఎస్ఆర్ ఆంజ నేయులు సస్పెన్షన్‌లో ఉన్నారు. హైదరాబాద్ నుంచి ఏపీకి ఆయన్ను తరలిస్తున్నారు. జత్వానీ కేసులో పూర్తిస్థాయిలో సీఐడీ అధికారులు విచారించనున్నారు.

**అన్నీ తానై వ్యవహరించి..**

ముంబయి నటి ఫిర్యాదు కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు రెండో నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా తాతా, ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీ సస్పెండ్ అయ్యారు. జత్వానీ వ్యవహారంలో వైకాపా ముఖ్యనేత చెప్పగానే పీఎస్ఆర్ ఆంజనేయులు రంగంలోకి దిగారు. ఆమెపై ఏ కేసు పెట్టాలి.. ఎలా అరెస్ట్ చేయాలనే విషయాలను ...(మిగతా 2లో)



# పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల చంద్రబాబు,జగన్, నారా లోకేశ్ స్పందన

క్యాథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన వినయం, కరుణ, శాంతి సందేశం ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తిని ఇచ్చిన ఆధ్యాత్మిక గురువు పోప్ ఫ్రాన్సిస్ మరణం తనకు చాలా బాధ కలిగించిందని చంద్రబాబు ఃఎక్స్ః వేదికగా పేర్కొన్నారు. మానవాళిని ప్రేమ, దయతో నడిపించారని కొనియాడారు. శాంతి సందేశం ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ సమాజానికి తన సంతాపం తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఆధ్యాత్మిక నాయకత్వంలో తరతరాలకు పోప్ ఫ్రాన్సిస్ స్ఫూర్తిగా నిలిచారని ...(మిగతా 2లో)

# తారకరామా తీర్థసాగర్‌ను పూర్తిచేస్తాం

- తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు ప్రాజెక్టు కీలకం
- జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు
- ప్రాజెక్ట్ బ్యారేజ్ పనులను పరిశీలించిన మంత్రి



**విజయనగరం, విశాఖ సమాచారమ్ :** తారకరామా తీర్థసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గుర్ల మండలం ఆనందపురం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు బ్యారేజ్ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ముందుగా ప్రాజెక్టువద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను, ప్రాజెక్టు మ్యాపులను తిలకించారు. ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బ్యారేజ్‌ను పరిశీలించారు. ...(మిగతా 2లో)



# ఒక్కరితోనే సరిపెట్టొద్దు...

## ఇద్దరు కంటే ఎక్కువ సంతానానికి ప్రాధాన్యం ఇవ్వండి

- శాఖలో జరిగిన పోషణ్ పఖ్వాడా -2025 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం పనికిరాదని, సమానత్వం పాటించాలని తల్లిదండ్రులకు హితవు
- గిరిజన ప్రాంతాలతో (40%) పోలిస్తే మైదాన ప్రాంతాల్లో (70%) సిజేరియన్లు అధికంగా ఉంటున్నాయని వ్యాఖ్య
- లిజపాన్ దేశంలో మాదిరిగా ఇక్కడ కూడా పిల్లలకు ఆరోగ్యకర అలవాట్లను నేర్పించాలి : కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, విశాఖ సమాచారమ్ :** జనాభా వృద్ధి సిద్ధాంతాన్ని, మేనేజ్మెంటు విధానాన్ని అర్థం చేసుకొని అధిక సంతానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఒక్కరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఒకప్పుడు ఇద్దరు ముద్దు అనే వారని, రానురాను ఇద్దరు వద్దు ఒక్కరే ముద్దుగా మారిందని, ఇప్పుడు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇద్దరు లేదా ముగ్గురు, అంతకంటే ...(మిగతా 2లో)

# తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

- సాక్ష్యాధారాలు లేకుండా కేసులు పెట్టడం లేదు
- టిడిపిపై కేసులు పెట్టేందుకు సిఐడి దుర్వినియోగం
- పిఎస్ఆర్ అరెస్టు పై హోంమంత్రి అనిత

**విజయవాడ, విశాఖ సమాచారమ్ :** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, ...(మిగతా 2లో)





# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి: కేంద్ర మంత్రి

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి శ్రీపాద యశోద నాయక్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ వచ్చిన సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీపాద యశోద ...(మిగతా 2లో)

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

- విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు
- పిఎసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్



**అమరావతి, విశాఖ సమాచారమ్ :** ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి.. గ్యాలరీల్లో ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో ...(మిగతా 2లో)

# ఆనందోత్సాహాల నడుమ సీనియర్ సిటిజన్స్ ఆట-పాట

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్ మరియు విశాఖ బాలోత్సవ్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన మీట్-గ్రీట్-ట్రీట్ కార్యక్రమం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ గడచిన సంవత్సరం ఎంజీటీ మొదటి కార్యక్రమం ఎంతో వేడుకగా జరిగిందని ఈ సంవత్సరం కూడా హాజరైన సీనియర్ సిటిజన్స్‌లో ఉత్సాహం కల్గిస్తోందని ఈ కార్య క్రమాన్ని కనీసం సంవత్సరంలో మూడుసార్లైనా నిర్వహించాలని కోరారు. డాక్టర్ పి.కె.జోష్ నేతృత్వంలో నిర్వహించబడుతున్న ఎంజీటీ అనేక రకాలుగా సీనియర్ సిటిజన్లను మైమరపిస్తోందని, ఈ కార్యక్రమం మళ్ళీమళ్ళీ జరపాలని అందరితో పాటు తాను కోరుకుంటున్నానని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పి.కె.జోష్ మాట్లాడుతూ ఎంజీటీ వయోవృద్ధులతో పాటు విభిన్నప్రతిభా వంతులకు అతిత్వరలో ఒక ఎంజీటీ కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఎంజీటీ సభ్యులందరూ సహకరిస్తే వయోవృద్ధుల కోసం ఒక సొంత భవనాన్ని నిర్మించాలనుకుంటున్నామని, భావి ...(మిగతా 2లో)




# పార్లమెంటే సుప్రీం.. ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్య క్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జవాబు దారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజా స్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజా ప్రతినిధులే ...(మిగతా 2లో)

2nd pages.qxd 4/22/2025 8:29 PM Page 2



# తారకరామా తీర్థసాగర్‌ను పూర్తిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలనుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విజయనగరం పట్టణాన్ని త్రాగునీరు, భోగాపురం విమానాశ్రయానికి నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, సుమారు 20వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో బ్యారేజ్ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ, గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. నిర్వహణ సైతం చేపట్టకపోవడంతో, ప్రాజెక్టు గేట్లు, ఇతర నిర్మాణాలు తుప్పుపట్టిపోయాయని తెలిపారు. ప్రాజెక్టు డైవర్షన్ కెనాల్ 60శాతం, సొరంగం పనులు 20 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. సుమారు 2.7 టిఎంసిల నీటిని నిల్వ ఉంచే రిజర్వాయర్ మట్టిగట్టు నిర్మాణ పనులు 60శాతం మేరకు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే ఆర్ అండ్ ఆర్ క్రింద దాదాపు రూ.175 కోట్లు పెండింగ్ ఉందని, దానిని చెల్లిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించి, వాటిని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఉజ్వల భవిష్యత్ ఉండే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి సుమారు రూ.807 కోట్లు అవసరమని అంచనా వేశామని, ఆలస్యం అయితే ఈ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని, అయినప్పటికీ నిధులను సమీకరించి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఒక్క నీటిపారుదల శాఖకు సంబంధించే సుమారు 18,000 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు బకాయిలు తీరుస్తూ, అప్పులకు వడ్డీలు కడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. తారకరామా తీర్థసాగర్ ప్రాజెక్టు కోసం మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ పర్యటనలో నెల్లిమర్ల, రాజాం ఎంఎల్‌ఏలు లోకం నాగమాధవి, కోండ్రు మురళీమోహన్, మార్కెఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, తారకరామ తీర్థసాగర్ ఎస్ఈ స్వర్ణకుమార్, ఆర్‌డిఓలు సత్యవాణి, డి.కీర్తి, టిడిపి నాయకులు కిమిడి నాగార్జున, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ప్రాజెక్టు డిఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి: కేంద్ర మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

నాయక్ ఇక్కడి భాజపా రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర నేతలు వీరికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. అనంతరం విజయవాడ కనకదుర్గ అమ్మవారి విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. మంత్రాలయం గురించి ప్రస్థావించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భాజపా బలోపేతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో వారధి ఇన్‌ఛార్జ్ కిలారు దిలీప్, భాజపా నేతలు, మహిళా మోర్చా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటే సుప్రీం.. ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం" అని అన్నారాయన. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. రాజ్యాంగ కార్యకర్తగా తాను మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు మార్గనిర్దేశం చేయబడుతుందని అన్నారు. అంతకు ముందు.. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబు దారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారాన్ని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి బిల్లుల విషయంలో గడువు విధించడానికి ముడిపెడుతూ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఓ సీనియర్ న్యాయవాది, పైగా ఉప రాష్ట్రపతి హోదాలో ఉండి ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతిపక్షాలు సహా మేధో వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. మరోవైపు.. బీజేపీ నేతలు సహా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా సుప్రీం కోర్టు స్పందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తాము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అని బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది.

## వాణిజ్య బంధం బలోపేతంపైనే దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

పరిచయం చేసుకున్నారు. కుమార్తె మీరాబెల్‌ను ఎత్తుకుని వచ్చిన ఉషా చిలుకూరితో మోదీ కరచాలనం చేసి కుశల ప్రశ్నలు వేశారు. తర్వాత చిన్నారులను చేయిపట్టుకుని ఇంట్లోకి తీసుకెళ్లారు. తొలుత వాన్స్ కుటుంసభ్యులందరికీ ఇంటి గార్డెన్‌ను మోదీ స్వయంగా చూపించారు. నెమళ్లు స్వేచ్ఛగా విహరిస్తున్న పచ్చికబయళ్లలో కుటుంబంతో కలిసి మోదీ కలియతిరిగారు. తర్వాత ఇంట్లోకి తీసుకెళ్లి గ్రూప్ ఫొటో దిగారు. తర్వాత నెమలి ఈకలను ముగ్గురు చిన్నారులకు ఇచ్చి వారితో ముచ్చటించారు. మీద కూర్చోబెట్టుకుని కబుర్లు చెప్పారు. వాన్స్ చిన్నకుమారుడు వివేక్ మోదీ తరహా డ్రెస్, పెద్దబ్బాయి ఇవాన్ సూట్ ధరించారు.

### ఒప్పందం పురోగతిపై సంతృప్తి

తర్వాత మోదీ, వాన్స్‌లు విడిగా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరుదేశాలకు ప్రయోజనకారి అయిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై విస్తృతస్థాయిలో చర్చలు జరిపారు. ఒప్పందం పురోగతిపై మోదీ, వాన్స్‌లు సంతృప్తి వ్యక్తంచేశారు. వీలైనంత త్వరగా ఒప్పందం ఓ కొలిక్కి వచ్చేలా చూడటంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. దీంతోపాటు రక్షణ, ఇంధనం, వ్యూహాత్మక సాంకేతికత రంగాల్లో మరింత సహకారంపైనా చర్చలు జరిపారు. త్వరలో భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నందుకు ట్రంప్‌కు తన తరఫున కృతజ్ఞతలు తెలపాలని వాన్స్‌తో మోదీ చెప్పారు.

# ఒక్కరితోనే సరిపెట్టొద్దు... ఇద్దరు కంటే ఎక్కువ సంతానానికి ప్రాధాన్యం ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ అనే నినాదాన్ని ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు ఆగవని, సంక్షేమ పథకాలపై ప్రభావం ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వు కూడా వెలువడినట్లు మంత్రి గుర్తు చేశారు. విశాఖపట్టణంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన పోషణ్ పఖ్వాడా -2025 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### మహిళలు ఆరోగ్యంగా... ఆనందంగా ఉండాలి

మహిళలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని దానిలో భాగంగా ఇప్పటికే మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలకు గ్రాట్యుటీ, మట్టి ఖర్చుల విషయంలో సానుకూలంగా వ్యవహరించారని, వివిధ రకాల నిధులు మంజూరు చేశారని చెప్పారు. అందుకే చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను అర్థం చేసుకొని క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని ఐసీడీఎస్, వైద్యారోగ్య శాఖల అధికారులు సమన్వయం వహించి సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా క్రమం తప్పకుండా గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్యవేక్షించాలని చెప్పారు. పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా మొదటి 1000 రోజులు పిల్లల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఊబకాయం లేని పిల్లలు ఉండేలా, ఆరోగ్యకర వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పోషణ్ ట్రాకర్, సమాజ స్థాయిలో తీవ్రమైన, మితమైన పోషక లోపాలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించడానికి నిర్దేశించిన మాడ్యూల్‌ను అమలు పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలతో (40%) పోలిస్తే మైదాన ప్రాంతాల్లో (70%) సిజేరియన్లు అధికంగా ఉంటున్నాయని ఈ పరిస్థితి మారాలని, సాధారణ ప్రసవాలు అధికంగా జరగాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

### పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం వద్దు...

పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం ప్రదర్శించరాదని, ఆడ, మగ అనే తేడా ఎట్టిపరిస్థితుల్లోనూ చూపించరాదని తల్లిదండ్రులకు మంత్రి హితవు పలికారు. ఇద్దరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, మంచి విలువలు నేర్పించాలని సూచించారు. టీవీ, ఫోన్ల వినియోగానికి పెద్దలు దూరంగా ఉంటూ పిల్లన్ని కూడా దూరంగా ఉంచాలన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అందించాలని సూచించారు. వారి ముందు తప్పులు చేయరాదని హితవు పలికారు.

### ఆరోగ్యకర విధానాలతో స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలను సాధించగలం : జిల్లా కలెక్టర్

జపాన్ దేశంలో మాదిరిగా ఇక్కడి పిల్లలకు కూడా ఆరోగ్యకర అలవాట్లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అక్కడ పిల్లలకు సైక్లింగ్, వ్యాయామం తప్పకుండా చేయిస్తారని గుర్తు చేశారు. పిలల్ని టీవీలకు, ఫోన్లకు దూరంగా ఉంచుతారని చెప్పారు. ఆరోగ్యకర అలవాట్లు, క్రమశిక్షణతో ఉండటంలో వల్ల అక్కడి పిల్లల్లో ఊబకాయం, ఇతర అనారోగ్య సమస్యలు కనిపించవని గుర్తు చేశారు. ఇక్కడి పిల్లల్లో కూడా అలాంటి మంచి లక్షణాలను పెంపొందించటం ద్వారా మంచి ఫలితాలు ఆశించవచ్చని కలెక్టర్ అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండటం ద్వారా ఆర్థిక పేదరికం రాదని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను రూపొందించవచ్చని, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. కమ్యూనిటీ భాగస్వామ్యం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఎనీమియా, ఊబకాయం లేని విధంగా, మాతా శిశు మరణాలు సంభవించని విధంగా అందరూ సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు.

ఏఐసీడీఎస్, యూడీసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అధికారులు, మంత్రి ఐసీడీఎస్ సిబ్బంది తయారు చేసిన వివిధ రకాల పోషకాహారాల స్టాళ్లను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లకు చేరుకొని సెల్ఫీలు తీసుకున్నారు. పోషణ్ పఖ్వాడా 2025కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి, అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కళాజాత బృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. సూర్యకుమారి, డైరెక్టర్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, టాటా సౌజన్యంతో నడుస్తున్న విజయ వాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్. రాజేంద్ర బాబు, యునిసెఫ్ ప్రతినిధి రేషా ఎన్ దేశాయ్, ఐసీడీఎస్ జేడీ చిన్మయిదేవి, పీడీ జయదేవి, యూసీడీ పీడీ సత్యవేణి, డీఎం&హెచ్వో పి. జగదీశ్వరరావు, ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు.

# పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల చంద్రబాబు,జగన్, నారా లోకేశ్ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను స్పృశించారని మంత్రి పేర్కొన్నారు.

### పోప్ మృతి వార్త ఎంతగానో కలచివేసింది: జగన్

క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మరణవార్త తనను ఎంతో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన సంతాపాన్ని తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.పోప్ ఫ్రాన్సిస్ క్యాథలిక్ చర్చికి అధినేతగా విశేషమైన సేవలు అందించారని జగన్ కొనియాడారు. ఆయన హయాంలో చర్చి వ్యవస్థలో పరివర్తనాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది క్రీస్తు విశ్వాసులపై ఆయన చెరగని ముద్ర వేశారని తెలిపారు. లాటిన్ అమెరికా ప్రాంతం నుంచి ఈ అత్యున్నత పదవికి ఎన్నికైన తొలి వ్యక్తిగా పోప్ ఫ్రాన్సిస్ చరిత్ర సృష్టించారని జగన్ కీర్తించారు. పోప్ ఫ్రాన్సిస్ కేవలం మత పెద్దగానే కాకుండా, ఒక నిజమైన మానవతా వాదిగా నిలిచారని వైఎస్ జగన్ అభివర్ణించారు. ప్రపంచ శాంతి కోసం పేదలు, అణగారిన వర్గాల పట్ల కరుణ చూపడంలో ఆయన ఎల్లప్పుడూ ముందున్నారని కొనియాడారు. ఆయన వినయం, మానవత్వం ప్రపంచాన్ని ఎంతగానో స్పృశించాయని పేర్కొన్నారు. శాంతి, కరుణ కోసం ఆయన గొంతుక ప్రపంచవ్యాప్తంగా వినిపించిందని తెలిపారు.పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని తాను ప్రార్థిస్తున్నట్లు వైఎస్ జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచానికి, ముఖ్యంగా క్యాథలిక్ సమాజానికి ఆయన లేని లోటు తీరనిదని పేర్కొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ సీనియర్ సిటిజన్స్ ఆట-పాట




(మొదటి పేజీ తరువాయి)

వయోవృద్ధులకు ఈ కేంద్రం ఆసరాగా నిలుస్తుందని అన్నారు. విశాఖ బాలోత్సవ్ కమిటీ ఛైర్‌పర్సన్ మరియు ఎంజీటీ కో-కన్వీనర్ కోరెడ్ల రమాప్రభ మాట్లాడుతూ కన్సరన్ సంస్థ ద్వారా డాక్టర్ పి.కె.జోష్ ఎన్నో విశేషమైన సేవలను వివిధ వర్గాలకు అందజేస్తున్నారని, వారి నిస్వార్థ సేవకు మద్దతుగా తమ సంస్థ కూడా కలిసి పనిచేస్తోందని తెలిపారు. మరొక సహ కన్వీనర్, విశాఖ సమాచారమ్ ప్రధాన సంపాదకులు సూరంపూడి వీరభద్రరావు మాట్లాడుతూ వయోవృద్ధులకు శాశ్వత చిరునామా కోసం ప్రయత్నాలు ప్రారంభించామని ఎవరైనా తమకు అవసరం లేని ప్రాంగణాలను గాని, ప్రదేశాలను గాని ఈ కార్యక్రమానికి మద్దతుగా అందించవచ్చని తద్వారా వారి కీర్తి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. అనంతరం రమాప్రభ బృందం నిర్వహణలో సాయంత్రం 6 గంటల వరకు అనేక వినోద కార్యక్రమాలు, వినోద క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీ డెంటల్ మరియు వీ హెల్త్ కేర్ అధినేత డాక్టర్ రమేష్ దంత నిర్వహణలో మెళకువలను తెలియజేశారు. డాక్టర్ మంజువాడ కిరణ్ కుమార్ తమ కృషి ఆర్థోపెడిక్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. హారిజన్ వైద్య కేంద్ర నిర్వాహకురాలు డాక్టర్ జ్యోత్స్న తేజ సాధారణ జీవన విధానంలో కొన్ని మెళకువలు నేర్పించారు. ఉత్సర్ష్ బ్యాంక్ ప్రతినిధులు తమ పథకాలను వివరించారు.

## తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటు-న్నామని హోంమంత్రి అనిత చెప్పారు. తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళు_న్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని అనిత అన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలపై నేడు కీలక సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

కాయానికి సెయింట్ పీటర్స్ బసిలికాకు ఎప్పుడు తరలించి ప్రజల సందర్శనార్థం ఉంచాలనే విషయాన్ని నిర్ణయించనున్నారు. వాస్తవానికి బుధవారం ఉదయం నాటికి పోప్ భౌతికకాయం అక్కడికి చేరుకొనే అవకాశం ఉందని నిన్న వాటికన్ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం 9 రోజులపాటు సంతాపదినాలు పాటిస్తున్నారు. వీటిని నవెండియలెస్ అంటారు. సాధారణంగా పోప్ అంత్యక్రియలు, ఖననం ప్రక్రియ మృతి చెందిన నాటినుంచి నాలుగు నుంచి ఆరో రోజు మధ్యలో పూర్తి చేస్తారు.

### ఇప్పటివరకు పోప్ మరణంపై స్పందించని చైనా..

కేథలిక్‌లో పవిత్ర గురువు అయిన పోప్ ఫ్రాన్సిస్ మరణంపై ప్రపంచ దేశాలు, అధినేతలు స్పందిస్తుండగా.. మరోవైపు బీజింగ్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. వాటికన్-చైనా కొన్నేళ్లుగా సరైన సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు. చైనాలో బిషప్‌లను ఎవరు నియమించాలనే అంశంపై వివాదంతో 1951లో బీజింగ్ దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకొంది. తమ దేశంలోని కేథలిక్ చర్చిల్లో బిషప్‌ల నియామకాలు పూర్తిగా తమ కనుసన్నల్లో చేయాలని పట్టుబడుతోంది. 2018లో బిషప్‌ల నియామకంలో ప్రభుత్వం పాత్ర విషయమై ఓ ఒప్పందం జరిగింది. దీనిని గత నవంబర్‌లో పొడిగించారు. ఇక నేషనల్ సెక్యూరిటీ చట్టాన్ని 2022లో హాంకాంగ్‌పై రుద్దిన వేళ.. కార్డినల్ జోసఫ్ జెన్ అరెస్టు మరోసారి వివాదానికి కారణమైంది.

### అంతిమ సంస్కారాలకు ట్రంప్

పోప్ ఫ్రాన్సిస్ అంతిమ సంస్కారాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియాలో వెల్లడించారు. అమెరికా ప్రథమ మహిళ మెలానియా కూడా అక్కడికి వెళ్లనున్నారు. శ్వేత సౌధంలో సంప్రదాయ ఈస్టర్ ఎగ్ రోల్ వేడుక ముగియగానే.. పోప్ మృతి వార్తను అధ్యక్షుడికి చేరవేశారు.

### భారతీయులు కూడా ఓటింగ్..

పోప్ ఫ్రాన్సిస్ తర్వాత ఆ స్థానంలోకి వచ్చే కొత్త వారిని ఎన్నుకోవడంలో భారత్ కూడా కీలక పాత్ర పోషించనుంది. దాదాపు 135 మంది కార్డినళ్లు కలిసి నూతన పోప్‌ను ఎన్నుకోనున్నారు. వీరిలో భారతీయులు కూడా ఉన్నారు. తొలుత ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్డినళ్లు పోప్ అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఆ తర్వాత సిస్టీన్ ఛాపెల్‌లో పాపల్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలో భారత్ తరఫున కార్డినళ్లు ఫిలిప్ నెరి ఫెర్రావ్, క్లీమిస్ బసెలియోస్, ఆంథోనీ పూల, జార్జ్ జాకబ్ కూవకాడ్ పాల్గొనున్నారు.

## ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

అన్నీ తానై చూసుకున్నారు. ప్రణాళిక సిద్ధం కాగానే వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను పిలిపించి జత్వానీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయించారు. తన ఆస్తిపై ఆమె తప్పుడు ఒప్పంద పత్రాల్ని సృష్టించి ఇతరులకు విక్రయించినట్లు ఇబ్రహీంపట్నంలో విద్యాసాగర్ ఫిర్యాదు చేశాడు. ఆ తప్పుడు ఫిర్యాదు ఆధారంగా జత్వానీ, ఆమె తల్లిదండ్రులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయి వెళ్లి జత్వానీ, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించడం.. రిమాండ్‌కు పంపడం తదితర వ్యవహారాలను కాంతిరాణా, విశాల్ గున్నీ పర్యవేక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైకాపా హయాంలో అధికారులు తమపట్ల వ్యవహరించిన తీరుపై జత్వానీ ఫిర్యాదు చేశారు. తప్పుడు కేసుతో తీవ్రంగా వేధించారని పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదుతో విద్యాసాగర్‌తో పాటు పీఎస్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీలపై కేసు నమోదు చేశారు.

## రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలు షాక్‌కు గురిచేశాయి - ఢిల్లీ హైకోర్టు



**ఢిల్లీ :** యోగా గురువు రామ్‌దేవ్ బాబా పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. హమ్‌దార్ద్ పానీయం విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సమర్థనీయం కావని పేర్కొంది. కొన్ని రోజుల క్రితం హమ్‌దార్ద్ షర్బత్ గురించి రామ్‌దేవ్ బాబా పరోక్షంగా తీవ్ర ఆరోపణలు చేశారు. దానిని కొనుగోలు చేయడం వల్ల వచ్చే లాభాలను కంపెనీ వేరొక వర్గానికి చెందిన నిర్మాణాలు చేపట్టేందుకు ఉపయోగిస్తోందన్నారు. "అదే ఈ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే.. గురుకులాలను నిర్మించవచ్చు. పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చు" అంటూ రామ్‌దేవ్ మాట్లాడారు.

2nd pages.qxd 4/22/2025 8:29 PM Page 3



# విజయవంతంగా జాబ్ మేళా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** మంగళవారం స్థానిక ఆదినారాయణ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.గోవింద రావు మాట్లాడుతూ జాబ్ మేళాకు సుమారుగా 15 ఎమ్మెల్సీ కంపెనీలు హాజరయ్యాయని, వివిధ కంపెనీలలో ఉన్న 1100 ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని మరియు ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు (ఐటి డిప్లమో, బీటెక్, బిబిఏఎం, బి.ఏ, బీకాం, బీఎస్సీ ) అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారని తెలిపారు. స్థానికంగా కానీ మరియు ఇతర ప్రదేశాల్లో ఉద్యోగ అవకాసం పొందినటువంటి వారు నియామకం పత్రం తీసుకున్న ఆ కంపెనీలో జాయిన్ అయ్యి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. జాబ్ మేళలో 15 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయని 455 మంది నిరోద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారని, 171 మంది వివిధ కంపెనీ లకు ఎంపిక కావటం జరిగిందని, సుమారు 50 మందికి ఉద్యోగ మేళా నిర్వహించిన చోటే ఉద్యోగ నియామక పత్రాలు అందిచటం జరిగింధని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# పిపిపి పద్ధతిలో ప్రైవేట్ ఆస్పత్రులను ప్రోత్సహించడం తగదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** జిల్లాలోని పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల్లో బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించాలన్న పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అనకాపల్లిలో హెల్త్ సిటీ కింద 7.68 ఎకరాలను ప్రయివేటు ఆసుపత్రులకు అప్పజెప్పే విఎంఆర్డిఎ ప్రతిపాదన విరమించుకోవాలని పరిశ్రమల ప్రమాదాల పేరుతో ప్రయివేటు ఆస్పత్రులకు చౌకగా భూములు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ ఆసుపత్రిలో బర్నింగ్ వార్డు, ఇతర మల్టీసెస్పాలిటీ తరహా వైద్యం సదుపాయాలు కల్పించాలని పరిశ్రమల ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని అచ్యుతాపురంలో ఏర్పాటుచేస్తున్న ఇఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చి ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణాలు తొందరగా పూర్తిచేసి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాల ప్రమాద బాధితులకు వైద్యం అందించాలనే పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహించే చర్యలు మానుకోవాలని చంద్రబాబు ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో విలువైన ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నారు. ఇటీవల టాటా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం 99 పైసలు చొప్పున 21 ఎకరాలు కారుచౌకగా ఇచ్చారు. విశాఖ నగరంలోని ఆరిలోవ హెల్త్ సిటీలో ప్రభుత్వ స్థలాలను చౌకగా పొందిన ప్రైవేట్ ఆసుపత్రులు పేదలకు ఉచిత వైద్యం అందించడంలేదు. ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారుతుంది. ప్రైవేట్ ఆసుపత్రులకు స్థలాలు ఇచ్చే ఆలోచనలను విరమించుకొని, అచ్యుతాపురంలో ఇఎస్ఐ, జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చేలా నిధులు కేటాయించాలి. ప్రజల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి పిపిపి ఒక ముసుగు మాత్రమే. పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను అచ్యుతాపురంలోని ఇఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుకు వినియోగించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏప్రిల్ 28న జీవీఎంసీ మేయర్ పదవికి ఎన్నిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికను 2025 ఏప్రిల్ 28వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను జారీ చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్.హరేందిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సదరు నోటిఫికేషన్ ప్రకారం 24.04.2025 తేదీ లోపల మేయర్ ఎన్నికల షెడ్యూల్ ను ఫారమ్-II ప్రకారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఎన్నికైన సభ్యులకు మరియు ఎక్స్-ఆఫీషియో సభ్యులకు మేయర్ ఎన్నికల నిమిత్తం ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరుగునని, మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం తేదీ: 28.04.2025, ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగునని కలెక్టర్ తెలిపారు.

# జర్నలిస్ట్ జయశ్రీ ని పరమార్శించిన ఏపిఎంఎఫ్ కార్యవర్గ సభ్యులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** స్నేహం అంటే భుజం మీద చెయ్యి వేసి నడపడమే కాదు నీకు ఎన్ని కష్టాలువచ్చిన నీ వెనుక మేము వున్నాము అని భుజం తట్టి చెప్పడం,నీ కష్టంలో భాగం అవడం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) కార్యవర్గ సభ్యులు,జర్నలిస్టులు నిరూపించారు,విశాఖపట్నంకు చెందిన వైజాగ్ ఫోకస్ స్టాఫ్ రిపోర్టర్ జయశ్రీ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆపరేషన్ అయిన తరువాత తన నివాసానికి వచ్చారని తెలుసుకున్న తోటి రిపోర్టర్స్ ఎం.లత,వరలక్ష్మి,అనుపమ యాదవ్,శారా,కె.అప్పలరాజు ,యల్లపు సన్యాసి నాయుడు పలువురు కార్యవర్గ సభ్యులు పరమార్శించి ఆర్థికంగా కొంత నగదు రూ.9,000/-వేలు చేయూతనిచ్చి ధైర్యం చెప్పారు. తనకు ఏమి అవసరం వున్నా మేము వున్నాము.. అని ఎపిఎం ఎఫ్ కార్యవర్గ సభ్యులు భరోసా ఇచ్చారు.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**ఈ-టెండరు నోటీస్ నెం. బి/ఈ.ఈజీఎస్ 01/2025-26 తేది.16.04.2025** PUB/0415

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు ఎదురుగా సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

**వ.నెం.: 01 టెండరు నెం.:** బి/ఈ.29/I/ఈజీఎస్/02/25-26 తేది. 16.04.2025 **పని పేరు :** బిజెడ్ఎ డివిజన్ :- 1)ఆర్‌జెవై : రాజమండ్రి స్టేషన్ వద్ద త్వరితగతిన నీటిసదుపాయము ఏర్పాటు చేయుట. 2) జిడిఆర్;- జిడిఆర్ స్టేషన్ వద్ద త్వరితగతి నీటిసదుపాయము ఏర్పాటు చేయుట- ఎలక్ట్రికల్ & పంపింగ్ ఏర్పాట్లు చేయుట. **టెండరు విలువ** (రూ): 2,48,93,417.20/- **ధరావత్తు/బిడ్ సెక్యూరిటీ** (రూ): 2,74,500/- **టెండరు డాక్యుమెంట్ వెల** (రూ): లేదు **పూర్తి చేయు కాలము:** 12 నెలలు **మూసివేయు తేది:** 08.05.2025

**వ.నెం.: 02 టెండరు నెం.:** బి/ఈ.29/I/ఈజీఎస్/02/25-26 తేది. 16.04.2025 **పని పేరు :** బిజెడ్ఎ డివిజన్ : బెజవాడ డివిజన్‌లో కాలం చెల్లిన ఇన్వర్టర్ లేని ఏసీలను తొలగించి ఫైవ్‌స్టార్ సామర్థ్యాలు కలిగిన ఇన్వర్టర్ కలిగిన ఏసీలను బిగించుట. **టెండరు విలువ** (రూ): 50,73,438.08/- **ధరావత్తు/బిడ్ సెక్యూరిటీ** (రూ): 1,01,500/- **టెండరు డాక్యుమెంట్ వెల** (రూ): లేదు **పూర్తి చేయు కాలము:** 6 నెలలు **మూసివేయు తేది:** 08.05.2025

ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడివేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

**టెండరు నోటీస్ నెం.బి-ఈ-29-టిఆర్‌డి-టిఎన్‌డిఆర్-03-2025-26 తేది. 17.04.2025** PUB/0416

**టెండరు నెం.:** బి/-ఈ29-టిఆర్‌డి-టిఎన్‌డిఆర్-03- 2025-26 **పని పేరు :** విజయవాడ డివిజన్- బెజవాడ డివిజన్‌లో తెట్టు రైల్వేస్టేషన్ దగ్గరలో ఆర్‌సీడీసీ లిమిటెడ్ వారి కొరకు రామయ్యపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టు ప్రతిపాదిత రైల్వే సామాగ్రి అయిన కొత్త లైన్ల కొరకు విద్యుతీకరణ చేయుట. **అంచనా విలువ:** (రూ): 2,01,94,691.15 **బిడ్ సెక్యూరిటీ (ధరావత్తు)** (రూ): 2,51,000/- **పూర్తి చేయు కాలము:** 12 నెలలు **మూసివేయు తేది:** 12.05.2025 గం. 15.00లకు.

వ.నెం. టెండరు ఖర్చు (రూ): లేదు

ఎస్ఆర్. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ టిఆర్‌డి/విజయవాడ

A0525

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.



## పాస్‌పోర్టు పోయినది

గోక రాంకుమార్ అనే నేను విశాఖపట్నం తాలుక డోర్ నెంబర్ 9-13-75/12, న్యూ రేసపువానిపాలెంలో నివసించుచున్నాను. నా పాస్పోర్ట్ నెంబర్ జె4126296 ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ లో 5/12/2024 లో ఉదయం 8 గంటలకు బైక్ డ్రైవింగ్ చేస్తుండగా పోయింది . కావున ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నంబర్ కు తెలియజేయగలరు .

**పాస్పోర్ట్ నెంబర్=జె4126296**

**అడ్రస్: డోర్ నెంబర్ 9 - 13- 75/12 న్యూ రేసపువానిపాలెం, విశాఖపట్నం అర్బన్ 530013.**

**ఫోన్ నంబర్ -9014564625.**


# టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల నానిబాబు మరియు మండల నాయకులు ఆద్వర్యం లో మండలం లో ఉన్న ప్రతి బూత్ కు సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 10800 సభ్యత్వాలు నమోదు అయ్యాయి. ఏ ఎల్ పురం పంచాయితీ అత్యధికంగా 1623 సభ్యత్వాలు చేసి నియోజకవర్గ స్థాయి లో మొదటి స్థానం లో నిలిచింది. ఈ యొక్క కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మరియు క్లస్టర్ ఇంచార్జి లు ,యూనిట్ ఇంచార్జి లు , బూత్ ఇంచార్జి లు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం




**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బి.కింతాడ సర్పంచ్ బూరె బాబురావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు జరిగేటప్పుడు స్థానిక సర్పంచులకు, ఎంపీటీసీ, కో ఆప్షన్ సభ్యులకు సమాచారం లేకుండానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఇకనుంచి ఏ ఒక్క ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించిన తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించి ప్రతి ఒక్కరిని గౌరవించే బాధ్యత అధికారులకు ఉందన్నారు. ఏ. కొత్తపల్లి, గరిసింగి, తామరబ్బా సర్పంచులు చింతల సత్య వెంకటరమణ, గూడు పు రాము, రామకృష్ణ మాట్లాడుతూ అసంతృప్తిగా మిగిలిపోయిన ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశంలో అధికారులను కోరారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న సమస్యలను అధికారులు గుర్తించి సత్వర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అన్ని శాఖల అధికారులతో సమగ్ర రివ్యూ నిర్వహించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే బండారు సానుకూలంగా స్పందించి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డెవలప్మెంట్ రాష్ట్ర చైర్మన్ పీవీజీ కుమార్, జడ్పిటిసి కర్రీ సత్యం, వైస్ ఎంపీపీ వి. గంగా భవాని, తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజ్, పరిపాలన అధికారి లక్ష్మీనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలి

## ప్రభుత్వాన్ని కోరిన ఆదివాసి సిపిఎం జిల్లా నాయకులు ఎస్ సూరిబాబు



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** ఆదివాసి గిరిజనుల కోసం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని తద్వారా గిరిజనులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని ఆదివాసి సిపిఎం జిల్లా నాయకుడు ఎస్ సూరిబాబు కోరారు. ప్రస్తుతం తీస్తున్న డీఎస్సీ వల్ల గిరిజన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని కావున ప్రత్యేక గిరిజన డిఎస్సి ద్వారా ఏజెన్సీలో ఉపాధ్యాయ నియమకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక డీఎస్సీ నిర్వహించకపోతే గిరిజన నిరుద్యోగులతో కలిసి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

# జనసేన పార్టీని బలోపేతం చేయాలి

## జనసేన చోడవరం ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు అన్నారు. సోమవారం పెదమదినలో సూపర్ సర్పంచ్ కొల్లిమల్ల వెంకటరావు అధ్యక్షతన జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఏడాది తర్వాత జరిగే స్థానిక సంస్థలు ఎన్నికలలో గెలుపు కోసం ఇప్పటినుండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. వైసీపీ నుండి మరింత మంది నాయకులు జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు డివిస్ నాయుడు, నాయకులు నరసింహ మూర్తిదాడి సూరి నాగేశ్వరరావు, దొండ సాయి, తుమ్మపాల రమేష్, సిరిపురపు రమేష్, అల్లం రామప్పరావు, నందవరపు రమాదేవి, బలిజ మహారాజు, గూనూరు మల్లు నాయుడు, గుండు గణేష్, మండపాక బాబురావు, అరుణ్, గంట్ల నరేష్, కర్రి రమేష్, చప్పగడ్డ శ్రీను, కొల్లిమల్ల నాగేశ్వరరావు, కొల్లిమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించండి

## చెప్పులు వద్దు రోడ్లే ముద్దు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మాడుగుల నియోజకవర్గంలో ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి డోలిమోతలు అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. మంగళవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు,అనంతరం మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అదికారం లోకి వస్తే గిరిజన గ్రామాలు అబివృద్ధి చేందుతాయని గిరిజనులు నమ్మి ఓట్లు వేసారని తెలిపారు.పవన్ కల్యాణ్ ఎజెన్సి పర్యాటన సందర్భంగా వచ్చి వెళ్ళిన తరువాత గిరిజనులకు చేప్పులు పంపిణీ చేయడం పట్ల గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మీకు ఓట్లు వేసినందుకు మేము చెప్పు తో కొట్టుకోనెందుకు చేప్పులు పంపించారా!అని ప్రశ్నించారు? గిరిజన గ్రామాలకు వెంటనే రోడ్లు సౌకర్యం కల్పించి డోలిమోతలు అరికట్టలాని డిమాండ్ చేసారు,శంకరం పంచాయతీలోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన,తాడి వలస. గోప్పూరు. రాయిపాలెం.రాజం పేట.వెలగలపాడు. కోత్తవలస. మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడి వలస గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని ఎన్నికల ముందు ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,20 కోట్ల ముప్పై లక్షల రూపాయలుతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు,నమ్మబలికి ఎన్నికల అయ్యి తోమ్మి నెలలు అవుతున్న కనీసం పట్టించు కోలెదన్నారు, వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిని స్త్రీలును బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

గోటి వాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఒక్క గిరిజన గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని పవన్ కల్యాణ్ వాగ్దానం నెరవేర లెదన్నారు కూటమి ప్రభుత్వ లోని ఎమ్మెల్యే యంపి లు స్థానికులు కావక పోవడం ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహనా లేక పోవడం గిరిజను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు గతసంవ త్సరం,కోత్తవలస గెడ్డ దాటలెక 108 గెడ్డ దాటలేక అక్కడి అక్కడె గిరిజనుడు చని పోయారని తెలిపారు తాడి వలస గెడ్డ దాటలేక గర్భిని స్త్రీ గెడ్డలోనె ప్రస వించిందని తెలిపారు,వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు తాడిపర్తి పంచాయతీ అజయ్ పురం కోత్తూరు చుట్టూ గెడ్డ రాస గోప్పూరు సిరిపురం చిన పిట్టగెడ్డ కోండవీది పెద గోర్రిగెడ్డ చిన గోర్రిగెడ్డ పసువుల భంద కోనాం పంచాయతీ రేళ్ళల పాలెం,చేరుగుబిల్లి మళ్ళీపాడు జూజులపాలెం,బందవీది కోత్తవీది, జయపురం గిరిజన గ్రామాలకు డోలిమోతలు తప్పడం లేదన్నారు, చింతలపూడి పంచాయతీ లోని బోడిగరువు నేరేళ్ళపూడి మదన గరువు గిరిజన గ్రామాలకు ట్రైబల్ దవలావ్ మెంట్ అబివృద్ధి నిధులతో రెండు కోట్లు కేటాయించిన కోంతమేరకు పనులు జరిగాయి ఇవి కూడ అసంపూర్తిగా నిలిచి పోయాయి గర్సింగి పంచాయతీ లో కించుమండకు నేటికీ ఎటువంటి రోడ్డు సౌకర్యం లెదు తరాలు మారినా తాతలు మాలిన గిరిజనులు తల రాతలు మాత్రం మారడం లెదన్నారు, అడవిలో జంతువులకు ఉన్న విలువైన గిరిజనులకు లేకపోవడం అన్యాయమన్నారు మాకు చేప్పులు వద్దు రోడ్లే ముద్దు అని గిరిజనులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు, మాడుగుల నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు రోడ్లు సమస్యలు పై ద్రుష్టి సారించి రోడ్లు సౌకర్యం కల్పించాలని వెంకన్న ప్రకటనలో డిమాండ్ చేసారు.

# శ్రీశ్రీ దుర్గమాంబ పండుగ గోడపత్రిక ఆవిష్కరణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామ ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ దుర్గమాంబ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి చేతులు మీదగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన గురువారం నాడు జరుగు దుర్గమాంబ అమ్మ వారి పండుగ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పండగ రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ అమ్మవారి కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పైల సన్యాసిరావు, వెన్నెల ఎకుల అప్పారావు, వెన్నెల సన్యాసిరావు, వెన్నెల నరసింహారావు, మారునాయుడు, గిరి, అభి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శార్వాణి స్కూల్లో డిజిటల్ తరగతులు ప్రారంభం



**గోపాలపురం, (విశాఖ సమాచారమ్):-** విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞాన విద్యను అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండల కేంద్రమైన గోపాలపురంలోని శర్వాణి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. అనంతరం ప్రిన్సిపల్ రాపాక ఫణికిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత విద్యా విధానానికి ఇప్పటి విధానానికి ఎంతో వత్యాసం ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానం వ్యాపారమైపోయిందన్నారు. ప్రస్తుత విద్యా భోధనలో పిల్లలకు కొంత స్వేచ్ఛనివ్వాలని అన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించినప్పుడే మంచి సమాజ స్థాపన జరుగుతుందని, ఆ విధంగా విద్యా సంస్థలు అడుగులు వెయ్యాలన్నారు. అదేవిధంగా ఆట, పాటలతో స్వేచ్ఛగా విద్యను అందించాలన్నారు. విద్య సంస్థలు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారానే మానసిక పరిపక్వత, సృజనాత్మకతగా ఎదుగుతారన్నారు. ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే వెంకట్రాజు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకట్రాజును దుస్సాలువాలు కప్పి పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జి.శ్రీనివాసరావు, మహేశ్వరరావ్, మండల టీడీపీ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, తెదేపా సీనియర్ నాయకులు జ్యేష్ఠ శ్రీధర్, వడ్లమూడి రమేష్, జ్యేష్ఠ శ్రీనివాసరావు, ఈలి శరత్ బాబు, మద్దిపాటి రమేష్, కొర్లపాటి రాము, కూనపోం ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పేరాబత్తులను కలిసిన మధు శేఖర్



**ఏలూరు, (విశాఖ సమాచారమ్):-** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల శాసన మండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖర్ను ఏలూరులో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదికలో చెరుకూరి సుభాష్ చంద్ర బోస్తో కలసి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మెరుపో సూరిబాబు గారు టిఎన్యుఎస్ రాష్ట్ర కార్యదర్శి బొల్లిపో మధు శేఖర్ లు అభినందనలు తెలిపారు.రానున్న విద్యాసంవత్సరం లో ఉపాధ్యాయ బదిలీలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం,ఉద్యోగులకు ఐ.ఆర్ మరియు పిఆర్సీ లపై ప్రభుత్వం చర్యలు చేపట్టేలా సిఫార్సులు చేయాలని వారు యం ఎ ల్ సి గార్ని కోరారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 23-4-2025

## సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు

సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది.

1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది.

**తొక్కిపట్టిన గవర్నర్**

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి.

ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది.

**పరిశీలన తంతుకూ పగ్గాలు**

రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది.

కేరళ పోరాటం

ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది.

**కేంద్రం బాధ్యత**

కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే.

పంచాంగం

బుధవారం 23-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. దశమి సా. 04.44 |
| నక్షత్రం | : ధనిష్ట ప. 12.08 |
| వర్జ్యం | : సా. 6.56 ల 8.27 |

# ఆరోగ్య ప్రదాత బైద్యనాథుడు



ఆరోగ్యప్రదాతగా పేరుగాంచిన బైద్య నాథ్ ఆలయం జార?ండ్ రాష్ట్రంలో దేవఘర్ జిల్లా సంతల్ పరగణాల్లో డియోఘర్లో ఉంది.దేవ్ గర్ అంటే దేవుడి ఇల్లు అని అర్థం. ఇక్కడి బైద్యనాథ్ ను ప్రార్థిస్తే భక్తులకు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాడని నమ్మకం.అందుకే బైద్యనాథ్ అని పేరు వచ్చిందని పురాణ గాథ.ఇది శివుడికి అంకితం చేసిన హిందూ దేవాలయం.ఈ ప్రాంగణంలో బాబా బైద్యనాథ్ గుడిలో పాటు 21 ఆలయాలు ఉన్నాయి.ఇది 12 జ్యోతిర్లింగాలలో ప్రముఖమైనది.ఆలయ గోపురం పిరమిడ్ ఆకారంలో ఉంటుంది.పార్వతి దేవాలయాన్ని బైద్యనాథ్ ఆలయానికి దారాలతో కలిపి ఉంటుంది.ఈ ప్రాంతం గిధౌర్ రాజులు పాలనలో చాలాకాలం ఉంది.

పురాణగాథ మేరకు రావణుడు శివుని గూర్చి హిమాలయాల్లో తపస్సు చేసాడు.ఆయన తన తలలు ఒక్కోటి అగ్నిలో వేస్తూ హోమం చేస్తున్నాడు.చివరి తల త్యాగం చేస్తున్నప్పుడు శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు.రావణుడు కామలింగం కోరాడు. అలాగే తనతో పాటు లంకకు రమ్మన్నాడు.శివుడు అంగీకరించాడు. కాని దాన్ని మార్గమధ్యంలో క్రింద ఉంచితే అక్కడ శాశ్వత నివాసంగా మారుతుందని శివుడు తెలిపాడు.దాంతో దేవతలు కైలాసంలో శివుడు లేడని ఆందోళనతో విష్ణువుని ఆశ్రయించారు. విష్ణువు ఆచమనం(పూజ సమయంలో అరచేతి ద్వారా నీరు తాగే ఆచారం) ద్వారా వరుణుని రావణుని కడుపులో ప్రవేశించమని ఆదేశించాడు.దాంతో రావణునికి మూత్రవిసర్జన అవసరం ఏర్పడింది.విష్ణువు బైజు అనే గొర్రెల కాపరి వేషంలో రావణుడికి ఎదురు పడతాడు.రావణుడు లింగాన్ని పట్టుకోమని కాపరిని కోరతాడు. రావణుడు త్వరగా రాకపోవడంతో అతడు నేల మీద పెట్టి వెళ్లిపోతాడు. ఆ తరువాత వచ్చిన రావణుడు ఎంత ప్రయత్నించినా లింగాన్ని కదిలించలేకపోయాడు.తన బొటనవేలును లింగంపై నొక్కడంతో లింగం పాక్షికంగా దెబ్బతింది.ఏమీ చేయలేక వెళ్లిపోయాడు. గోకర్ణం పురాణ కథ కూడా ఆత్మలింగం పేర ఇలాగే ఉంటుంది. అక్కడ బాలవినాయకుడు లింగాన్ని క్రింద పెడతాడు.

బైద్యలింగాన్ని దేవతలు పూజించి ఆలయాన్ని నిర్మించారు.అప్పటి నుంచి మహాదేవుడు కామ్నలింగ రూపంలో డియోఘర్లో బైద్యనాథ్ గా పిలువబడుతున్నాడు.శివుడు మండుతున్న కాంతిస్తంభంగా కనిపించే ప్రదేశాలను జ్యోతిర్లింగాలు గా భావిస్తారు.

మత్స్య పురాణం ఈ ప్రదేశాన్ని ఆరోగ్య బైద్యనాథ్ గా చెబుతున్నది. బ్రిటీష్ ఈస్టిండియా పాలనలోనూ ఆలయవిషయాలలోప్రత్యక్షజోక్యం చేసుకోవాలని ప్రయత్నించి విఫలం చెందడంతో ప్రధాన పూజారికి బాధ్యతలు అప్పగించారు.బైద్యనాథ్ లో భవాన్ కుండ్ ఆలయం సంవత్సరానికి ఒకసారి మాత్రమే తెరుచుకుంటుంది. నవరాత్రులలో తెరుస్తారు. శ్రావణమాసంలో బైద్య నాథ్ ఆలయాన్ని లక్షలాది భక్తులు సందర్శిస్తారు. గంగాజలంతో బైద్యనాథ్ ను అభిషేకిస్తారు.ఈ ఆలయం లో బైద్యనాథ్ ను అర్చించి అనంతరం దుమ్కాలోని స్వయంభూగా వెలిసిన బసుకీనాథ్ ఆలయాన్ని భక్తులు సందర్శిస్తారు. ఇక్కడసీతారాముల కల్యాణం జరుపుతారు.

బైద్య నాథ్ ఆలయం పండాల నిర్వహణలో నడుస్తున్నది.క్యూలైన్లు గర్భగుడివరకూ ఏర్పాట్లు చేసారు.గర్భ గుడి చాలా చిన్నదిగా ఉండి ఒకేద్వారంతో ఇరుకుగా ఉంటుంది.భక్తులు దర్శనం చేసుకుని అటేరావాలి. దాంతో తోపులాట తప్పడంలేదు.ఆ తోపులాటలో భక్తులు స్వామి వారిమీద కూడా పడుతుంటారు.గుమ్మంవద్ద చిన్నకర్రలతో భక్తులను ముందుకు కదలండని కొడుతుంటారు. సోమవారం ధర్మదర్శనంలో నాలుగున్నర గంటలపాటు క్యూలైన్లలో నడిచి చివరకు బైద్యనాథ్ ను దర్శించుకునే సమయంలో తోపులాటలో మనసు ప్రశాంతంగా శివుని మీద ఉంచలేక బతికి బయటపడితే చాలు అన్నట్లు ఉంటుంది భక్తుల పరిస్థితి.ఈ పరిస్థితిని తప్పించి ప్రశాంతంగా బైద్యనాథ్ ను దర్శించుకునే సౌకర్యం దేవాలయ కమిటి కల్పించాలని దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులు కోరుతున్నారు. అలాగే దేవాలయ అభివృద్ధి కూడా నత్తనడక నడుస్తున్నదని స్థానిక భక్తుల వాదన. డబ్బులు భారీగా చెల్లించే భక్తులకు సౌకర్యం బాగానే కల్పిస్తున్నారు.కాని సామాన్య భక్తులు అగచాట్లు పడుతున్నారు.

**యం.వి.రామారావు, 8074129668**

# దురలవాట్లతో కాలేయ అనారోగ్యం



కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీక రించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారు చేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయటం లాంటి 500 పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస పరిజ్ఞానం మనకు వుండాలి. లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలచి జీవనశైలిని మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయసుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరం.

శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" పాటిస్తున్నాం. ఈ ఏడాది ఇతివృత్తంగా "ఆహారమే ఔషధం" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి.

ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారక జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు. దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాలు కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరి చర్మం/కళ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి.

మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితమౌతుంది. ఆరోగ్యం సమకూరుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి.

**డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,**

# అతి పెద్ద పిరమిడ్



ఈజిప్టులో అతి పెద్ద పిరమిడ్ ఇది. దీనిని 2.3 మిలియన్ రాతి బ్లాకులతో నిర్మించారు. ఒక్కొక్క దాని బరువు 10 నుంచి 15 టన్నుల దాకా ఉంటుంది.

అయిదు వేల సంవత్సరాల క్రితం యంత్రాల వసతి లేని కాలంలో కేవలం మానవ శక్తితో వాటిని నిర్మించడం.

పిరమిడ్లను పురాతన ఈజిప్షియన్లు ఫారోలు, వారి కుటుంబాలకు సమాధులుగా నిర్మించారు. వాటిని మరణానంతర జీవితానికి స్మారక చిహ్నాలుగా భావించారు. అత్యంత ప్రసిద్ధ పిరమిడ్‌లు గిజాలో ఉన్నాయి, వాటిలో గ్రేట్ పిరమిడ్ ఒకటి.

ఈ పిరమిడ్‌లను మిలియన్ల రాతి బ్లాకులను ఉపయోగించి నిర్మించారు. ఒకప్పుడు తెల్లటి సున్నపురాయితో కప్పబడి ఉండేవి.

**పిరమిడ్ల గురించి మరికొన్ని వాస్తవాలు ....**

గిజా గొప్ప పిరమిడ్.

ఇది రాజు ఖుఫు కోసం నిర్మించారు.

గ్రేట్ పిరమిడ్ ను 20 సంవత్సరాలలో దాదాపు 20,000 మంది కార్మికులు నిర్మించారు.

పిరమిడ్ అనేది కేవలం సమాధి మాత్రమే కాదుబీ అవి మతపరమైన నిర్మాణాలు. శక్తికి చిహ్నాలు కూడా.

గిజాలోని పిరమిడ్‌లు ఖగోళ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడానికి కార్డినల్ దిశలతో (ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర) ఏర్పాటు చేసినవే.

గిజాలోని గ్రేట్ స్పింక్స్ పిరమిడ్ కాంప్లెక్స్‌ను కాపాడిందని, ఫారో ఖాఫ్రేను సూచిస్తుందని నమ్ముతారు.

కొన్ని పిరమిడ్‌ల లోపలి భాగంలో పిరమిడ్ టెక్స్టులు అని పిలువబడే హైరోగ్లిఫిక్ శాసనాలు ఉన్నాయి. ఇవి మరణానంతర జీవితం గురించి మతపరమైన రచనలు.

అన్ని పిరమిడ్లు సూటిగా ఉండేవి కావు:

కొన్ని పిరమిడ్లు క్లాసిక్ కోణాల రూపం కంటే భిన్నమైన ఆకారాన్ని కలిగి ఉన్నాయి.

విచారకరమైన విషయమేమిటంటే పిరమిడ్‌లలో కొన్ని కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకున్నాయి.

# ప్రశ్నించే అలవాటు మంచిదే

అదొక పట్టణం. ఆ ఊళ్ళో ఒకడున్నాడు. అతను అమాయకుడు. ఏ గొడవకూ వెళ్ళే వాడు కాదు. అతనిని ఆ ఊళ్ళో ఉన్న వాళ్ళందరూ తెలివితక్కువ వాడిగా చెప్పుకునేవారు. అతనిని ఎవరూ లెక్కచేసే వారు కాదు. అతనితో మాట్లాడటానికి ఎవరూ ఇష్టపడే వారు కాదు.

దాంతో అతను ఎంతో బాధ పడ్డాడు.

ఓరోజు ఆ ఊరుకి ఓ సాధువు వచ్చాడు.

అతను ఆ సాధువుని కలిసాడు. అయ్యా, ఈ ఊళ్ళో వాళ్ళందరూ నాకు ఏమీ తెలీదని, ఏదీ రాదని చిన్నచూపు చూస్తున్నారు. ఎగతాళి చేస్తున్నారు. చాలా బాధగా ఉంది. నేనేం చెప్పినా హేళనగా నవ్వుతారు. అందుకే నేనేమీ చెప్పాలను కున్నా చెప్పడం మానేశాను. ఎవరితోనూ చనువు గా ఉండలేకపోతున్నాను. ఎవరినీ కాదని ఎలా ఉండగలను. నేను నలుగురిలో ఉండాలనుకుంటు న్నాను అంటూ తన కష్టాన్ని చెప్పుకున్నాడు. మీరే నా సమస్యకు ఏదన్నా పరిష్కారం చెప్పాలన్నాడు.

సాధువు, నీ సమస్యకు ఓ పరిష్కారముంది. ఎవరన్నా ఏదన్నా చెప్తే నువ్వు వెంటనే దాన్ని ఖండించు. అవును అంటే కాదను. కాదంటే అవునను. ఎవరైనా ఫలానా వాడు మంచి వాడని చెప్తే నువ్వు కాదని చెప్పు. ఎవర్నయినా చెడ్డవారంటే నువ్వు మంచి వారను. దేవుడు ఉన్నాడని ఎవరన్నా అంటే లేదని చెప్పు. దేవుడు లేదని చెప్తే నువ్వు ఉన్నాడని చెప్పు. ఎవరేం చెప్పినా నువ్వు తిరస్కరించు. ఎవరన్నా ఏదన్నా చెప్తే నిరూపించమని అడుగు అన్నాడు సాధువు.

అతను మీరన్నట్టే నడచుకుంటాను. బాగానే ఉంది. ఎవరన్నా నిరూపిస్తే అప్పుడేం చేయాలి అన్నాడు.

సాధువు నవ్వారు. ఎవరూ నిరూపించలేరు. ప్రపంచం అంతుబట్టనిది. జీవితమూ అంతే. కనుక ఎవరూ ఏదీ నిరూపించలేరు. భయపడకు అన్నాడు సాధువు.

అతను సాధువు చెప్పినట్టే నడచుకోసాగాడు. ఎవరు ఏది చెప్పినా తిరస్కరించేవాడు.

ఎవరన్నా ఏదన్నా చెప్తే నిరూపించమని పట్టుపట్టేవాడు.

దాంతో అతనితో మాట్లాడడానికి అందరూ ఆలోచించేవారు. అతను సామాన్యుడు కాదని అనుకున్నారు. ఇంతకాలమూ అతనిని తప్పు అంచనా వేసామనుకున్నారు. అతను తెలివైనవాడే అనుకున్నారు.

ఆ క్షణం నుంచి అతనికి ఇవ్వవలసిన మర్యాద ఇవ్వడం మొదలుపెట్టారు.

ఇది ఒక రష్యా కథ.

వరద ప్రవాహంతో కొట్టుకుపోయేవాడికన్నా వరదా ప్రవాహాన్ని ఎదురీదేవాడే అందరి దృష్టిని ఆకర్షిస్తాడు.

ఇతరుల దృష్టిని ఆకట్టుకోవడం కోసమే కొందరు దేనికో దానికి సాహసిస్తారు.

ఇంకొందరైతే తాము తెలివైన వారమని అనిపించుకోవడం కోసం ఎవరన్నా ఏదన్నా కాదన్నా తనకు తెలియకున్నా కావాలనే గొంతు పెంచి మాట్లాడుతారు.

మరికొందరు తమ కింది వారి మాటలను అస్సలు పట్టించుకోరు. వారికేమీ రాదనుకుంటారు. అంతా తమకే వచ్చని వారి ఊహ.

ఓ కార్యకర్త తనకు తెలిసింది చెప్తే అది ఎందుకూ పనికిరాదని అంటారు. విద్యార్థులు సరిగ్గా చెప్తే దాన్ని తిరస్కరించే మాష్టార్లు ఉన్నారు.

అలాగే ఓ కార్యాలయంలో గుమాస్తా ఏదన్నా చెప్తే పైఅధికారికి అది నచ్చదు. అంతెందుకు భార్య ఏదన్నా చెప్తే దాన్ని లెక్కచేయక పెడచెవిన పెట్టే భర్తలున్నారు.

కొందరు ప్రతి దానినీ తిరస్కరిస్తూ మాట్లాడుతుంటారు. వారికి అది అలవాటు.

ఒక్కొక్కసారి మంచి దాన్ని కూడా వారి అజ్ఞానంతో తిరస్కరించి కష్టాల పాలవుతుంటారు. అప్పటికి గానీ వారిలో మార్పు రాదు.

నాకు తెలిసిన ఒకరితో మహాత్మా గాంధీ మంచి వారని చెప్పగానే అబ్బే ఆయన అస్సలు మంచి వాడు కాదని వెంటనే ఖండించాడు. పైగా తను చెప్పినదానిని సమర్థించుకోవడం కోసం ఏవేవో మాటలంటారు. ఆ మాటలకు అర్థంపర్థం ఉండదు. ఆ మనిషితోనే కాస్సేపు తర్వాత గాంధీజీ అంత మంచి వారు కాదని కావాలనే అన్నాను. అప్పుడు అతను నీకేం తెలుసు...గాంధీజీ అంతటి మంచి వారు లేరన్నాడు. గాంధీజీ ఎంత మంచి వారో అని చెప్పడానికి బోలెడన్ని సంఘటనలు ఉదహరించాడు. ఇటువంటి వారిని ఏమనుకోవాలి. అసలు అటువంటి వారితో మాట్లాడటమే దండగమారి పని. కానీ ఒక్కొక్కప్పుడు కాలక్షేపం కోసం అతనితో ఏదో ఒక అంశం మీద మాట్లాడుతుండేవాడిని.

మతం మనిషికి అవసరమా అనవసరమా అని అడిగితే రెండు వైపులా మాట్లాడేందుకు వీలుంది. కానీ అది చెప్పే తీరును బట్టి ఉంటుంది.

అలాగే దేవుడు ఉన్నాడా లేడా అంటే రెండు విధాలుగా మాట్లాడేందుకు వీలుంది.

అందుకే అనుభవజ్ఞులు చెప్పేదొక్కటే. ఎవరన్నా ఏదన్నాసరే చెప్తే దానిని అలాగే స్వీకరించక మనమూ ఆలోచించాలని. అప్పుడు ఓ నిర్ణయానికి రావాలని.

నిజం తెలుసుకోవాలంటే ప్రశ్నించడం తెలియాలి. అలాగని ప్రతి దానికీ ప్రశ్నిస్తూపోతే ఏదీ ఒక కొలిక్కి రాదు. ప్రశ్న ఉద్దేశం జవాబు తెలుసుకోవడానికే కదా.

ఏది చెప్పినా స్వీకరించడం వల్ల అబద్ధాన్ని కూడా స్వీకరిస్తే అదే నిజమని అనుకునే ప్రమాదముంది. ఇందువల్ల అనేక సమస్యలు వస్తాయి. దాని వల్ల కష్టం నష్టం మనకే.

కొనే వస్తువును ఎలా పరీక్షిస్తామో అలాగే అభిప్రాయాల విషయంలోనూ స్పష్టత ఉండాలి. అరకొర జ్ఞానం ఎప్పుడూ ముప్పే. వినడానికి కొందరి మాటలు బాగున్నాయని వాటిని అలాగే స్వీకరించకూడదు. మన ఆలోచనకు పదును పెట్టాలి.

ఈ ప్రపంచంలో ఎన్నో అబద్ధాలు దీర్ఘకాలంగా బతుకుతున్నాయి. మన పూర్వీకులు అప్పటి అభిప్రాయాలను ఆమోదించారని వాటిని ఈనాటికీ ఆమోదముద్ర వేస్తూ పోతే అవి పనికిరాకపోవచ్చు. కాలమాన పరిస్థితులుబట్టి కొన్ని మారుతాయి.

ఎవరైనా ఏదైనా చెప్పినప్పుడు అందులో నిజానిజాలు ఏమిటన్నది తెలుసుకోగలిగితేనే మనం గట్టిగా వాదించగలం. మన అభిప్రాయాన్ని చెప్పడానికి వీలుంటుంది. ఏదైనాకావచ్చు, ఎందుకు ఎప్పుడు వంటి ప్రశ్నలు వేసినప్పుడే ఒకడు నిజం తెలుసుకోవడానికి వీలుంటుంది.

నిజాన్ని మనమే తెలుసుకున్నప్పుడే నమ్మకం ఏర్పడుతుంది. అంతేతప్ప ఎగుటి వారి దృష్టిని ఆకట్టుకోవడం కోసం మనం మిడిమిడి జ్ఞానంతో వాదనకు దిగి అభాసుపాలై బాధపడితే లాభం లేదు. నిజం తెలుసుకోవడం కోసం ప్రశ్నించాలి. అది మంచి అలవాటే.

**- యామిజాల**

## పేద మహిళ పెద్దకర్మకు "వాసుపల్లి" రూ.5000 ఆర్థిక సాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దక్షిణ నియోజకవర్గం 36వ వార్డులో నివాసముంటున్న గుమ్మడి పెంటమ్మ పెద్ద కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక సాయం అందించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో మంగళవారం ఉదయం మృతి చెందిన గుమ్మడి పెంటమ్మ కుమారులకు సొంత నిధులు ఐదువేల నగదును అందజేశారు. గతంలో ఆమెకు మెడికల్ ఖర్చులకు కూడా వాసుపల్లి గణేష్ కుమార్ ముందుకు వచ్చి చేయూతనందించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ అత్యధిక పేదలు ఉండే దక్షిణ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో నాన కష్టాలు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. డ్రైనేజీ, కాలువలు రోడ్లపైకి వచ్చి ప్రజలు అనారోగ్యంకి గురవుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేరన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలతో ప్రజలు సంతోషంగా ఉండేవారన్నారు. నేడు మాయమాటలతో అధికారంలోకి వచ్చినా కూటమి ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అందించలేకపోతున్నారన్నారుకేవలం అధికార దాహంతో విశాఖలో జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం కోసం ముప్పతిప్పలు పడ్దారన్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వ 10 నెలలనే కుంటిపడిన పాలనలో ప్రజలు మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని వాసుపల్లి స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం 12 సీసాలు స్వాధీనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మంగళవారం అసిస్టెంట్ కమీషనర్ పి.రామచంద్రరావు ఆదేశములు మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ ఎమ్ రమణ మరియు సిబ్బంది భోగాపురం మండలంలో రావడ గ్రామం లో బి పైడిరాజుని 12 బాటిల్స్ తో పట్టుకుని,కేసు నమోదు చేయడం జరిగింది.తదుపరి విచారణ కొరకు కేసు ను ప్రోహిబిషన్ %డ%ఎక్సైజ్ స్టేషన్ భోగాపురం కి ట్రాన్సఫర్ చేయడం జరిగింది.రైడ్ లో ఈసీ వి యమ్. నాయుడు,బి. రాము పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### సుమారు నెలరోజులకు బయటపడిన వైనం



**కొవ్వూరు:** మద్దూరు లంక గ్రామంలో పల్లెపాలెంలో ఆకుల కృష్ణారావు అనే రైతుకి చెందిన మకాం సమీపంలో చిత్రాపు వెంకట్రావు మృతదేహాన్ని గుర్తించారు. సుమారు నెల రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చునని రూరల్ పోలీసులు భావిస్తున్నారు. మృతదేహం పూర్తిగా ఎండిపోయి ఎముకలు మాత్రమే మిగిలాయి. రూరల్ ఎస్సై కె.శ్రీహరిరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆరునెలలు క్రితమే మృతుడు వెంకట్రావు భార్య రామజ్యోతి తొమ్మిది నెలలు గర్భవతిగా ఉన్న సమయంలో గుండె పోటుతో మృతి చెందారు. అప్పటి నుంచి వెంకట్రావు ఒంటరిగా ఉంటున్నారు. గ్రామానికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్టు ఎస్సై చెప్పారు. ఆమె ఇటీవల హైదరాబాద్ వెళ్లిపోయింది. వెంకట్రావు తల్లిదండ్రులు పదిహేహేనేళ్ల క్రితమే మృతి చెందారు. దీంతో తన సోదరుడు ఒక పోర్షన్‌లోను వెంకట్రావు మరో పోర్షన్‌లోను నివాసం ఉంటున్నారు. అన్నదమ్ములిద్దరూ మాట్లాడుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో లభ్యమైన మొబైల్ ఫోన్ ఆధారంగా శవం వెంకట్రావుది అని నిర్ధారించారు. మార్చి 20వ తేదీన చివరి కాల్ చేసి ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఘటనా స్థలంలో లభ్యమైన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి సమీపంలోనే గుళికలు డబ్బా ఉండడాన్ని బట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. వెంకట్రావు ఆత్మహత్యకు పాల్పడ్డారా? ఎవరైనా హత్య చేశారా? అన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. దీంతో అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీహరిరావు తెలిపారు.

## గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని చెర్లోపాలెం కు చెందిన మాజీ సర్పంచ్, మాకిరెడ్డి వెంకటరమణ మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు.

## ఇండ్కాల్ టెక్నాలజీస్ ఏసర్ బ్రాండ్ పేరుతో స్మార్ట్‌ఫోన్ల ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఏసర్ ఇంక్‌తో ట్రేడ్‌మార్క్ లైసెన్సింగ్ ఒప్పందం కింద, భారతదేశంలో 'ఏసర్' బ్రాండ్ పేరుతో స్మార్ట్‌ఫోన్‌లను ప్రవేశపెట్టనున్నట్లు ఇండ్కాల్ టెక్నాలజీస్ అధికారికంగా ప్రకటించింది. ప్రతిభావంతమైన ఆవిష్కరణలు మరియు శక్తివంతమైన పనితీరు కోసం ప్రసిద్ధిగాంచిన ఈ టెక్ స్టార్టప్, ఇటీవల నిర్వహించిన వర్చువల్ ఈవెంట్‌లో 'సూపర్ ఈఎక్స్' సిరీస్‌కు చెందిన రెండు మోడళ్లను ఆవిష్కరించింది. ఈ లాంచ్ ద్వారా, ప్రీమియం డిజైన్‌లు మరియు అత్యుత్తమ ఫీచర్లను కలిగిన స్మార్ట్‌ఫోన్‌లతో భారత మార్కెట్‌లో తమ శక్తివంతమైన ప్రవేశాన్ని అందించేందుకు సిద్ధమైంది.



ఏసర్ సూపర్ ఈఎక్స్ మరియు ఏసర్ సూపర్ ఈఎక్స్ ప్రో పోటీ ధరల వద్ద ప్రీమియం ఫీచర్లను తీసుకురావడానికి రూపొందించబడ్డాయి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం భారతదేశం అంతటా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా చేస్తుంది.

ఏసర్ సూపర్ ఈఎక్స్ మరియు ఏసర్ సూపర్ ఈఎక్స్ ప్రో: బ్లెండింగ్ పెర్ఫార్మెన్స్, స్టైల్ మరియు సమర్థత

ఏసర్ సూపర్ ఈఎక్స్ 6.78" ఎఫ్‌హెచ్‌డి+ 120హెచ్‌జెడ్ డిస్‌ప్లేతో వస్తోంది సబ్ 15,000 సెగ్మెంట్‌లో ఇదే మొదటిసారి ఈ రేంజ్‌లో ఎఫ్‌హెచ్‌డి+ డిస్‌ప్లే పరిచయం అవుతోంది. స్లీక్ డిజైన్‌తో పాటు, ఇది మీడియాటెక్ 6300 చిప్‌సెట్ ద్వారా శక్తినిస్తుందీ, ఇది ఈ ధర విభాగంలో అత్యంత ప్రబలమైన ప్రాసెసర్‌గా నిలుస్తోంది, సున్నితమైన పనితీరు మరియు విశ్వసనీయతను అందిస్తోంది. 64ఎంపీ సోనీ LYTIATM సెన్సార్‌తో కూడిన ట్రిపుల్-కెమెరా సెటప్ వెనుక భాగంలో ఉంటుంది, ఇది ఈ ధరలో అత్యున్నత ఫోటోగ్రఫీ అనుభవాన్ని అందించగలదు. అదనంగా, 33డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో, బ్యాటరీ వేగంగా రీచార్జ్ అవుతూ రోజంతా గేమింగ్, స్ట్రీమింగ్ లేదా బ్రౌజింగ్ వంటి పనులకు సిద్ధంగా ఉంటుంది. ఈ డివైజ్ స్టాక్ ఆండ్రాయిడ్ 15 ఆధారంగా, శుభ్రమైన, బ్లోట్‌వేర్-రహిత యూజర్ ఇంటర్‌ఫేస్‌ను అందిస్తుంది తద్వారా అనవసరమైన అప్లికేషన్ల నుండి విముక్తి లభిస్తుంది. రేమ్ మరియు స్టోరేజ్ వేరియంట్ల విషయానికి వస్తే, వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా, ఇది 4+4జీబీ రేమ్ 128జీబీ నుండి 8+8జీబీ రేమ్ / 256జీబీ వరకు పొడిగించడానికి వీలుండే ఎంపికల్లో లభిస్తుంది. ఇండ్కాల్ ఈ ఫోన్‌ను మూడు ఆకర్షణీయమైన రంగులు ు స్టైలిష్ బ్లాక్, క్లాసీ బ్లూ మరియు ఎలెగెంట్ గ్రీన్ లలో ఆవిష్కరించింది, ఫలితంగా స్టైల్ మరియు పనితీరు రెండింటినీ కోరుకునే వినియోగదారులకు ఇది పూర్తిగా సరిపోతుంది.

## వీధి సుబ్రమణ్యం హత్య కేసు పై సిట్ హర్షణీయం

- మిగిలిన అట్రాసిటీ కేసుల్లో కూడా పునర్విచారణ చేయాలి
- విదసం డిమాండ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దళిత యువకుడు వీధి సుబ్రమణ్యం ను హత్య చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై ఐపీఎస్ అధికారి దినేశ్ దేవరాజ్ పాటిల్ తో ప్రత్యేక దర్యాప్తు కు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడాన్ని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక హర్షాన్ని వెల్లుబుచ్చింది ..

ఈ సందర్భంగా విదసం, బహుజన సేన, భీమ్ సేన, బీఎస్ ఐ సంఘాల నేతలు పబ్లిక్ లైబ్రరీ లో సమావేశం అయ్యారు..

విదసం నేత డాక్టర్ బూసి వెంకట రావు మీడియా మాట్లాడుతూ

జగన్ ప్రభుత్వం దళితుల పై చేసిన హత్యలు, దాడులపై గత ఏడాది అక్టోబర్ లో అమలాపురం లో బాధిత కుటుంబాలు అన్నిటిని విదసం ఒకే వేదిక మీదకు తెచ్చి పునర్విచారణ కోరిన విషయం గుర్తు చేశారు.. విదసం ద్వారా బాధితులు చేసిన విజ్ఞప్తి పై ప్రభుత్వం స్పందించడం సంతోషం అన్నారు.

బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందులి మాట్లాడుతూ డాక్టరు సుధాకర్ హత్య కేసును మళ్ళీ విచారించాలని , కోడి కత్తి కేసు లో కుట్ర కోణం లేదని ఎన్ ఐ ఎ స్పష్టం చేసినందున ఏపి పోలీసుకు బదిలీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని, వెంకటయి పాలెం శిరో మండనం కేసులో బెయిల్ మీద ఉన్న తోట త్రిమూర్తులు పై హైకోర్టు లో క్రాస్ అప్పీల్ వేయాలని అలాగే అమరావతి ఉద్యమ దళితుల పై పెట్టిన అట్రాసిటీ కేసులు బేషరతుగా ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో కొరమాటి చిన్నారావు, జాజి ఓంకార్, రూపక నాయక్, మల్లయ్య రాజు, బొడ్డు కృష్ణ, రవిసంతోష్, పాల్గొన్నారు..

## ధరిత్రి దినోత్సవం జయప్రదం చేయండి

- సమస్త జీవరాశి జీవించడానికి కృషి చేయండి
- డాక్టర్ డివిజి శంకర్రావు, చైర్మన్, ఎపి స్టేట్ ఎస్ టి కమిషన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ధరిత్రి దినోత్సవం జయప్రదం చేయండి అని ఎపి స్టేట్ ఎస్ టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు కోరారు. మంగళవారం ఉదయం ఆయన ఎంవిపి కాలనీలో విలేకరులతో మాట్లాడారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా తాను సైతం పక్షులు, వన్యప్రాణులు కోసం నీరు మట్టి పాత్రలలో అందుబాటులో ఉంచానని, పిచ్చుకల కోసం గూళ్ళు, ధాన్యం కంకుల కుచ్చులు ఏర్పాటు చేసామని తెలిపారు. సమస్త జీవరాశి జీవించడానికి కృషి చేయం డని పిలుపునిచ్చారు. మనిషి జీవులు గూడు చేయలేదని, భూమి మీద ఉన్న సమస్త జీవరాశిలో మనిషి కూడా ఒక భాగమే అన్నారు. ప్రధానంగా మన ఇంటి పిచ్చుకలు పది వేల సంవత్సరాల క్రితం మనం వ్యవ సాయం మొదలు పెట్టిన దగ్గర నుంచి మన ఇంటి వద్ద సూరుల్లో గూళ్ళు పెట్టుకుని జీవిం చడం మొదలు పెట్టాయి అన్నారు. ఇప్పుడు వాటి సంఖ్య 80 శాతం తగ్గిపోయింది కాబట్టి వాటి పరిరక్షణకు కృషి చెయ్యాలి అని కోరారు. శీతోష్ణస్థితి వేడెక్కి పోతున్న తరుణంలో పక్షులు వన్యప్రాణులు కోసం నీరు అందుబాటులో ఉంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులకు సభ్యత్వ కార్డుల పంపిణీ

**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** ఇటీవల సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సభ్యత్వ కార్డులను నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారా యణ మరియు పార్టీ మండల అధ్యక్షుడు 'నందిపల్లి వెంకటరమణ' ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలలో మన నాతవరం మండలం లోనే అత్యధికంగా 12 వేలకు పైగా సభ్యత్వాలు చేయడం జరిగిందని, ఈ కార్డులు చేయడం ఎంత కష్టమో, చేసిన కార్డులను పంపిణీ చేయడం కూడా అంతే కష్టం అని, ఇంతకుముందు కార్డులు నాయ కులు ఇంటికి పట్టి కెళ్లి ఇంట్లో పెట్టుకొనే వారని కానీ ఇప్పుడలా జరగకుండా అత్యా ధునిక టెక్నాలజీని మన పార్టీ తీసుకు వచ్చిందని, మీరు ప్రతీ కార్డు వారి ఇంటికెళ్లి మీ మొబైల్ లో స్కాన్ చేసి ఇవ్వాలని, అలా మీరు ఎంత మందికి ఇచ్చారో పార్టీ సెంట్రల్ ఆఫీసులో చూపిస్తుందని, ఆ లిస్ట్ సెంట్రల్ ఆఫీస్ నుండి మన ఆఫీస్ కి వస్తుంది అని, మన పార్టీ తరపున ఏ కార్యక్రమం చేసినా, పార్టీ ఏ లక్ష్యాన్నయితే



నిర్దేశించిందో, ఎలా చేయమందో ఖచ్చితంగా చేయవలసిన బాధ్యత మనపై ఉన్నది అని, మీరు ఒప్పుకున్న బాధ్యతలు సరిగ్గా నిర్వర్తించకపోతే ఈ విస్తృతమైన పోటీలో మీకన్నా తెలివైనవారు ఎగరేసుకు పోతారు అని, మేము తరుచూ స్పీకర్ కార్యాలయమునకు వెళ్ళినపుడు స్పీకర్ దగ్గర మాట పడవలసి వస్తుంది అని, ఈ రోజు రాని బూత్ కన్వీనర్లు వచ్చిన వారి దగ్గర నేర్చుకోండి అని, ఇప్పటికీ కొన్ని బూతులు మార్చి 30వ తారీఖులోగా ఇవ్వమన్న కె ఎస్ ఎస్ లు ఏప్రిల్ నెల చివరికొచ్చినా ఇవ్వలేదని, కొన్ని గ్రామాలలో అయితే నాయకులు కూర్చోడానికి ఇబ్బందికరంగా ఉంది అని, పార్టీని సమిష్టిగా నడపవలసిన బాధ్యత మండలంలోనైనా, గ్రామాలలో అయినా నాయకులపై ఉంది అని, అలా చేస్తేనే పార్టీ నిర్దేశించినటువంటి లక్ష్యాలు నెరవేరుతాయి తప్ప ఏదో మొక్కుబడిగా చెయ్యొద్దు అని, ప్రతీ గ్రామంలో సరిపడా క్యాడర్, కార్యకర్తల సర్వీసును ఉపయోగించుకుని పార్టీని ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసిదేముడు (బాబులు), నేతల విజయ్ కుమార్, పార్టీ మండల జనరల్ సెక్రటరీ అప్పన విజయ్ కుమార్, మండల వైస్ ప్రెసిడెంట్ జీవిరెడ్డి రాజబాబు, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారాం, స్టేట్ %ాజ% మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిదయ్య(చిన్నా), తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంగారు సూరిబాబు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

### 'తపాలా'లో 21,413 ఉద్యోగాలు.. రెండో షార్ట్‌లిస్ట్ విడుదల



దేశవ్యాప్తంగా వివిధ పోస్టల్ సర్కిళ్లలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో 21,413 గ్రామీణ డాక్ సేవక్ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు గుడ్‌న్యూస్. ఈ ఉద్యోగ నియామకాల్లో మెరిట్ ఆధారంగా షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల రెండో జాబితాను తపాలా శాఖ సోమవారం విడుదల చేసింది. గత నెలలో తొలి జాబితా విడుదల చేయగా.. తాజాగా రెండో జాబితాను ప్రకటించింది. ఎంపికైన అభ్యర్థుల రెండో జాబితాను https://indiapost-gdsonline.gov.in లో అందుబాటులో ఉంచింది.

మొత్తం పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్‌లో 1215, తెలంగాణలో 519 చొప్పున పోస్టులను భర్తీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాలకు ఎంపికైనవారి రెండో జాబితాలో ఏపీ నుంచి 702 మందిబీ తెలంగాణ నుంచి 169 మంది చొప్పున షార్ట్ లిస్ట్ అయ్యారు. రెండో జాబితాలో ఎంపికైన అభ్యర్థులు మే 6లోగా ధ్రువపత్రాలు పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుంది. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్‌గా సేవలు అందిస్తారు. అభ్యర్థులు పదో తరగతిలో సాధించిన మార్కులు లేదా గ్రేడ్ మెరిట్ ఆధారంగా ఎంపిక చేపట్టారు. కంప్యూటర్ జనరేటర్ పద్ధతిలో మార్కుల ప్రాధాన్యం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి అభ్యర్థుల షార్ట్ లిస్ట్ రూపొందించారు.

## డిఎస్సీ - కరెంట్ అఫైర్స్

1)76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి ఎవరు?
ప్రబోవో సుబియాంటో

2.)ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఎక్కడ నిర్వహించబడింది?
న్యూఢిల్లీజి

3.)యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏ రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలను రాబోయే ఐదేళ్లపాటు పీహెచ్‌డీలో అడ్మిషన్ తీసుకోకుండా నిషేధించింది?
- రాజస్థాన్

4).టీమిండియా కొత్త బ్యాటింగ్ కోచ్ ఎవరు?
- సితాన్షు కోటక్

5.)ద్వీపంలోని ప్లాంటేషన్ ప్రాంతాల్లో 60 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసేందుకు భారతదేశం మరియు ఏ దేశం ఒప్పందంపై సంతకం చేశాయి?
- శ్రీలంక

6.)గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో ఆర్కియాలజికల్ ఎక్స్‌పీరియన్షియల్ మ్యూజియం, ప్రేరణ కాంప్లెక్స్ మరియు వాద్‌నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఇటీవల ఎవరు ప్రారంభించారు?
- అమిత్ షా

7.)ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
- నృపేంద్ర మిశ్రా

8.)న్యూఢిల్లీలోని భారత్ మండపంలో రెండవ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025ని ఇటీవల ఎవరు ప్రారంభించారు?
- నరేంద్ర మోదీ

9.)భారతదేశంలో తన స్వంత ఉపగ్రహ కూటమిని కలిగి ఉన్న మొదటి ప్రైవేట్ కంపెనీ ఇటీవల ఏది?
- పిక్సెల్

10.1975 నుండి 1977 మధ్యకాలంలో ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లిన ఖైదీలకు ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం ? 20,000 పెన్షన్ ప్రకటించింది?
- ఒడిషా

11.).కాశీ తమిళ సంగమం ఫేజ్ 3 కోసం రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ఇటీవల ఏ కేంద్ర మంత్రి ప్రారంభించారు?
- ధర్మేంద్ర ప్రధాన్

12.).ఇటీవల, ఏ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నం ఐదు రోజుల అధికారిక పర్యటన కోసం భారతదేశంలో ఉన్నారు?
- సింగపూర్

(13). భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఎక్కడ నిర్వహించబడింది?
- న్యూఢిల్లీ

14). భారతదేశంలో మొట్టమొదటి 3డి ప్రింటింగ్ హెల్మెట్‌ను ఎవరిప్రయోగించుకున్నారు?
ఇండియన్ ఆర్మీ

15) 2025లో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో భారతదేశం యొక్క ఎక్స్‌పో పెరిగింది?
- 25%

**- డా.పి.వి.రామ్ , ఎం.ఏ, బీ.యిడీ, పీ.హెచ్.డీ.**
**విశాఖపట్నం, 9553574250**

## పైడిమెట్ట స్కూల్‌లో ఫేర్వెల్ - డే



**తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి కొల్లి చిన్నబాబు):** తాళ్లపూడి మండలం పైడిమెట్ల పైడిమెట్ట గ్రామ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల (స్కూల్) లో ఫేర్వెల్ -డేని పురస్కరించుకొని కొప్పాక అంతోన్ రాజు పిల్లలకు బిర్యాని మరియు చికెన్ కర్రీ ఏర్పాటు చేసారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టర్ స్వీట్స్ మరియు సహా ఉపాధ్యాయురాలు ఐస్ క్రీమ్ అందించారు.

# శ్రీ నూకంబిక భక్తులకు మజ్జిగ పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య ఉత్సవాల్లో భాగంగా నాలుగవ ఆదివారం సందర్భంగా అమ్మవారి ఆలయ ఆవరణలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య నెల పండుగ ఉత్సవాలలో చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. క్లబ్బు గౌరవ అధ్యక్షులు పెంటకోట నర్సింగరావు, చైర్మన్ పిఎస్ అప్పారావు, అధ్యక్షులు బిఎస్ఎం కే.జోగినాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి బర్రికలు శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 26న చోడవరంలో మెగా జాబ్ మేళా



**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** నియోజవర్గంలో నిరుద్యోగ యువత సౌకర్యార్థం ఈనెల 26న చోడవరంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో గల రోలుగుంట, రావికమతం బుచ్చయ్యపేట చోడవరం మండలాల పరిధిలో గల నిరుద్యోగ యువత యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివిధ కంపెనీల వారు హాజరవుతున్నారని తెలిపారు. కనీసం పదో తరగతి పాసై 35 సంవత్సరాల లోపు ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని చదివి ఉంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో గల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వ ఆశయాలుకి అనుగుణంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని కోరారు.

## నువ్వు విజిల్ బ్లోవర్ వి కాదు

# క్రైమ్ బ్లోవర్ వి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ట్విట్టర్ వేదికగా మాజీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని తీవ్రంగా నిలదీశారు. "నువ్వు విజిల్ బ్లోవర్ వి కాదు, క్రైమ్ బ్లోవర్ వి" అంటూ విమర్శలు గుప్పించారు.విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో కూర్చొని విజయసాయి రెడ్డి నిర్వహించిన డిస్టిలరీల దందా, తయారు చేయించిన నకిలీ మద్యం వ్యవహారాలపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. త్వరలోనే ఆ బాధితులు సీఐడీకి ఫిర్యాదు చేయనున్నారని, అప్పటికి విజయసాయి రెడ్డి బట్టలు విప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.తస్మాత్ జాగ్రత్త ! అంటూ గట్టిగా హెచ్చరిక జారీ చేశారు.

# పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయండి

## సీఐటీయూ గూనూరు. వరలక్ష్మి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** చోడవరం ప్రధాన రహదారిలో ప్రజలు ప్రయాణికుల సౌకర్యం సులభ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు. ఈ మేరకు సిఐటియు ప్రతినిధి గూనూరు వరలక్ష్మి సోమవారం మహిళలతో కలిసి చోడవరం ప్రాంతంలో రోజురోజుకీ జనాభా పెరుగుతూ అభివృద్ధి జరుగుతుందని ఈ నేపథ్యంలో చోడవరం మేజర్ పంచాయతీ మండల కేంద్రం, నియోజకవర్గ పరిధితో కూడి ఉందన్నారు.ఇలాంటి చోడవరం కొత్తూరు జంక్షన్ లో ఒకే చోట రెవిన్యూ ఆఫీస్, ఎంఈఓ ఆఫీస్,పోలీస్ స్టేషన్, రిజిస్టర్ ఆఫీస్,కోర్టు, పాఠశాలలో తోపాటు వాటికి కొద్ది దూరంలో ఎండిఓ ఆఫీస్ లు ఉన్నా యని వాటి పనులు నిత్యం అనేకమంది చుట్టుపక్కల ప్రాంతాల వారు వస్తు పోతుంటారు అన్నారు.వారిలో ఎక్కువమంది మహిళలు కూడా ఉంటారన్నారు. అలాంటి మండల కేంద్రంలో కనీసం ఒక్క పబ్లిక్ టాయిలెట్ కూడా లేకపోవడంతో మహిళలు పురుషులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితుల్లో కనీసం వాష్ రూమ్ కి వెళ్దాం అన్నా వాష్ రూమ్ లేని పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి పంచాయతీ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గాని, ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి సులబ్ కాంప్లెక్స్ ని ఏర్పాటు చేయాలని సిఐటియు తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. చోడవరం మొత్తంలో ఏ పని మీద వచ్చిన టాయిలెట్స్ కి వెళ్లాలంటే కాంప్లెక్స దగ్గరకు వెళ్లడం తప్ప ప్రత్యామ్నాయ మార్గం లేని పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి ప్రజాప్రతినిధులు పంచాయతీ అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# భక్తులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- పోలీస్ శాఖకు సహకరించండి.
- చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** గ్రామ దేవత మన్య ప్రజల ఆరాధ్య దైవం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, సంపూర్ణ సహకారం అందించాలని స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. ఈ మేరకు అన్ని వర్గాల ప్రజలు, వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా సూచనలమేరకు, ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు పురస్కరించుకొని భక్తులకు,ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చింతపల్లి మండల కేంద్రంలో ఈ నెల 24 వ తేదీ నుంచి 27 వరకు జరుగు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు, ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలిగించవద్దని. ఈ మేరకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి పోలీస్ శాఖకు ,సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.. ఈ నేపథ్యంలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా, స్థానిక ప్రజలకు, ఇతర ప్రాంతాల నుంచి జాతర కు వచ్చే భక్తులకు కొన్ని సూచనలు తెలియజేసి, కచ్చితంగా ఈ నిబంధనలను పాటించాలని అలాగే వాహనాల నిమిత్తం పార్కింగ్ స్థలాలను కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ మేరకు నర్సీపట్నం - లంబసింగి మీదుగా చింతపల్లి వైపు నుండి వచ్చే వాహనాలకు ఏపిఆర్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అలాగే. సీ లే రు పెదవలస అంతర్ల వైపు నుండి వచ్చే వాహనాలకు భక్తుల సౌకర్యార్థం జిల్లా పరిషత్ అతిథి గృహం సమీపం లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా పాడేరు - అన్నవరం - చౌడిపల్లి వైపు నుండి చింతపల్లి వైపు వచ్చే భక్తుల నిమిత్తం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ వద్ద పార్కింగ్‌ను కేటాయించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా పండగ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు ఈ నెల24 వ తేది నుండి 27 వ తేదీ వరకు చింతపల్లి టీ జంక్షన్ నుండి డిగ్రీ కాలేజీ వరకు గల రోడ్డుపై ఎటువంటి వాహనాలను నిర్లక్ష్యంగా నిలపరాదని అన్నారు. చింతపల్లి జాతర కు వచ్చే వాహనాలు మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే గ్రామంలోకి అనుమతి ఉంటుందన్నారు. ఈ విషయం అందరూ గమనించాలని సూచించారు. ఆ తర్వాత వచ్చే వాహనాలు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో నిలపాలని అన్నారు. పండగ సందర్భంగా షాపులకొచ్చే ప్రజలకు, అదే క్రమంలో భక్తులకు, వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపార సంస్థలు యజమానులు గమనించి, వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.

**అసౌకర్యాల నివారణ**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలిగించే విధంగా, ధ్వనులు చేయడం, ఈవ్ టీజింగ్ తదితర వాటికి పాల్పడిన, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. .అలాగే జాతర సందర్భంగా ఏదైనా సమస్య లు ఉత్పన్నమైనప్పుడు, ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి, సహాయం పొందాలని సూచించారు. పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్: 112 చింతపల్లి పోలీస్ స్టేషన్ నెంబర్లు: ఎస్ఐ 9440904238 సి ఐ 9440904239, అదనపు ఎస్ ఐ 94941 57957 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ నేపథ్యంలో పై నిబంధనలు అన్నింటినీ, స్థానిక ప్రజలు, చింతపల్లి ముత్యాలమ్మతల్లి పండగ కు వచ్చే భక్తులు గమనించి ,ఖచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

# దరిత్రీ దినోత్సవ స్పెషల్ స్టోరీ (వరల్డ్ ఎర్త్ డే)

**ఈ వేస్ట్ తగ్గించేందుకు 18 ఏళ్ల క్రితమే బీజం వేసిన రావికమతం ఎండిఓ వెంకన్న బాబు- 2008లోనే తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం**



**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ పరిధిలోని రావికమతం మండల ఎంపీడీఓ గా పనిచేస్తున్న వెంకన్న బాబు పర్యావరణ పరిరక్షణ కై తన వంతు కృషి చేస్తూ యువత కు మార్గదర్శం గా నిలుస్తున్నారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "ఈవేస్ట్" ను రీసైక్లింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే, ఈ వేస్ట్ వలన భూగర్భ జలాలు విషతుల్యమవుతాయని ముందే గుర్తించి తన శాఖ లో 18 ఏళ్ల క్రితమే పలు సంస్కరణలు తీసుకు వచ్చానని ప్రస్తుత రావికమతం ఎండిఓ కె.వెంకన్న బాబు గుర్తు చేశారు.2008లో నాతవరం పంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేసిన కాలములో ఈ వేస్ట్ తగ్గించేందుకు తన శాఖలో బీజం వేశామన్నారు.పంచాయతీ పరిధిలో వీధిలైట్లు కు ఫిల్మెంట్ స్థానంలో సి ఎఫ్ ఎల్ బల్బులు ఉపయోగించడం వలన విద్యుత్ ఆదాతో పాటు ఈ వేస్ట్ కూడా తగ్గుతుందని గుర్తించి పంచాయతీ పరిధిలో వీధిలైట్లకు సి ఎఫ్ ఎల్ బల్బులు అమర్చారు. నిరంతరంగా వెలుగుతున్న బల్బుల ఫిల్మెంట్ క్రమేపి వేడెక్కి ఫిల్మెంట్ రాలిపోయి బల్బు దీనివలన విద్యుత్ ఆదాతో పాటు బల్బుల వ్యర్థాలు కూడా తక్కువ అయ్యాయని గుర్తించి 2008లో తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో తన పేరు నమోదు చేసిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ వేస్ట్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలలో తూచా తప్పకుండా పాటించి కొత్త మార్గాలు అన్వేషించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

**ఆచరణ లో మేటి ఈ అధికారి...**

గ్లోబల్ వార్మింగ్ ను తగించడానికి తన వంతుగా సాధ్యమైనంత పర్యావరణ హిత వస్తువులు తాను వినియోగిస్తూ తన తోటి వారిని కూడా ప్రోత్సహిస్తూ ఆదర్శం గా నిలుస్తున్నారు. తాను వాడిన పాత బట్టలతో చేతి సంచి తయారు చేసుకుని వాడుతారు, అదేవిధంగా బెల్ట్ బదులు పాత బట్టల నుండి క్లాత్ బెల్ట్ నే వాడతారు... అధికారిననే దర్పం ఏ మాత్రం లేకుండా అధికారిక కార్యక్రమాలకు కూడా ఇదేవిధంగా వెళుతూ పలువురికి వీటి ఆవశ్యకత ను తెలియజేస్తూ వుంటారు.తన తోటి వారంతా అడవి రాముడు అంటూ ఎగతాలిగా మాట్లాడుకున్నా పట్టించుకోనని తెలిపారు.తాను తన ఇంటిలో కనీసం ఏసీ కూడా వాడనని, తన మండల పరిధిలో అందరికీ ఏకో ఫ్రెండ్లీ వస్తువులే వాడాలని చెబుతానని భవిష్యత్ తరాలకు మనమిచ్చే బహుమతి సాధ్యమైనంత పర్యావరణ హితం చేయాలని తెలిపారు.

# గిరిజన ప్రాంతంలో నకిలీ సరుకులు అమ్మకాలు

## పట్టించుకోని జిల్లా పౌరసరపర అధికారులు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** అరకు వేలి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతు అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రాలలో అనంతగిరి డుంబ్రిగూడ అరకు వేలి హుకుంపేట పెదబయలు ముంచంగి పుట్టు పాడేరు చింతపల్లి జిల్లా అంతట గిరిజన ప్రాంతంలో మైదాన ప్రాంతం నుండి వ్యాపారులు సొమ్ము చేసుకోవడానికి గిరిజనులకు మభ్యపెట్టి జోరుగా నకిలీ సరుకులు అమ్మకాలు కొనసాగిస్తున్నారు గిరిజనుల ప్రాణాలతో చెలగటం ఆడుతున్నారు ఇది చాలా దుర్మార్గము దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాము పప్పు దినుసులు పసుపు కారం ఉప్పు వంట నూనె తిను బండరాలు సీత పానీయాలు బిస్కెట్స్ చాక్లెట్స్ అనేక రకాల వస్తువులు నకిలివి కావడం వలన గిరిజనులకి నకిలీవి వస్తువు అని తెలియకపోవడంతో తక్కువ ధరకు వస్తుందని కొనుగోలు చేసుకుంటున్నారు ఇవి సేవించి తినడం వలన చిన్నపిల్లల ప్రాణాలు కూడా సైతం ప్రాణాలు అర్పిస్తున్నారు దీనిని తక్షణమే ప్రతి మండల కేంద్రాలలో ఉన్న షాపులలో పౌరసరపరాధికారులు తక్షణమే తనిఖీ చేసి వారి పైన చర్య తీసుకోవాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారికి గిరిజనుల తరపునకాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము

ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రామ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేడాబారికి భీమారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్‌గా శారద గట్టు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలోని శారదానది గట్టు నుండి జాతీయ రహదారి -16 బైపాస్ రోడ్ వరకు సుమారుగా 15 అడుగుల నది గట్టును వాకర్స్ నడకకు వీలుగా బుల్డోజర్ తో చదును చేయించారు.ఈ వాకర్స్ ట్రాక్ నిర్మాణంలో స్థానిక కల్యాణి నర్సింగ్ హొమ్ అధినేత, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కేకే వి ఏ నారాయణ రావు ప్రముఖ పాత్ర వహించారు. సుమారుగా 25,000- రూపాయల ఖర్చుతో దీనిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 40 మంది పురుషులతో పాటు మహిళా వాకర్స్ పాల్గొని నూతన వాకర్స్ క్లబ్ గా ఏర్పడ్డారు..

శిల్లా గోపాలరావు, (విశ్రాంత పోలీస్ అధికారి), రాపేటి నారాయణ రావు, (అనకాపల్లి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు), డాక్టర్ డిడి నాయుడు, (రోటరీ క్లబ్ ఏజీ )మురళీ కృష్ణ, వీరు మాట్లాడుతూ నడక వల్ల ప్రయోజనాలు గురించి వివరించారు. అలాగే సిమ్మెంట్ రోడ్స్ మీద నడిస్తే ముడుకుల నొప్పులు వస్తాయని, మట్టి ట్రాక్ మీద నడిస్తే ముడుకులపై ఏ విధమైన ఒత్తిడి పడదని అందరూ మట్టి ట్రాక్ పైనే నడవాలని సూచించారు. "నడవండి, నడిపించండి - ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో వాకర్స్ మళ్ల భాస్కరరావు, సిహెచ్ నరసింగరావు, కే వివి సత్యనారాయణ, ఆదారి మల్లిఖార్జున రావు, గంగరాజు, కె శ్రీనివాస్, ఆదికోటి. సర్వారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ కమిటీ సభ్యులకు సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక మెయిన్ రోడ్డు చిన్న బజార్ వద్ద కొలువైన శ్రీ సీతారామ ఆలయంలో ఈనెల 6న జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన 21 మంది ఉత్సవ కమిటీ సభ్యులను మంగళవారం ఆలయంలో శాశ్వత కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో. శాశ్వత గౌరవ అధ్యక్షులు. కొణతాల జగన్నాధ రావు నాయుడు, అధ్యక్షులు. కె నారాయణ రావు మాస్టారు, కార్యదర్శి సిరసపల్లి సూరిబాబు, కోశాధికారి. దాసిరెడ్డి వెంకటేశ్వరరావు. సత్తివాడ దుర్గారావు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు. తిమ్మ పాత్రుని వెంకటేష్, కార్యదర్శి. సిరసపల్లి రాజు, కోశాధికారి.పాముల ప్రసాద్. ఆలయ కన్వీనర్ పచ్చర్ల వెంకట అప్పారావు, ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

- గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేస్తాం
- డి ఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో ఆగదు
- 6 ఐటిడిఏ లలో రూ.6 కోట్లతో స్మార్ట్ బజార్లు
- జిల్లా ఇంచార్జి మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** గిరిజనాభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేసారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో ఐటిడి ఏ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఐటిడి ఏ 74వ పాలక వర్గ సమావేశానికి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్య, గిరిజన సంక్షేమ శాఖపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. 6 ఐటిడి ఏ పరిధిలో రూ.6 కోట్ల తో స్మార్ట్ బజారు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీ ఎస్సీని ప్రకటించిందని ఎట్టి పరిస్థితిలో డి ఎస్సీని పూర్తి చేస్తామన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో గిరిజన నిరుద్యోగ యువతకు అన్యాయం జరగదని స్పష్టం చేసారు. 11 విద్యా సంస్థలను రూ.34 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. మిగిలి విద్యా సంస్థలోంల మౌలిక సదుపాయాలకు రూ.132 కోట్ల నిధులు అవసరం ఉంటుందన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలు, ఆరోగ్యం, పౌష్టికాహారంపై ఐటిడిఏ పి.ఓ తనిఖీ చేయాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.450 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. రూ. 25 కోట్లతో 35 మల్టీ పర్పస్ సెంటర్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆడ పిల్లల మాదిరిగా మగ పిల్లలు బయటకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.450 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. రూ. 25 కోట్లతో 35 మల్టీ పర్పస్ సెంటర్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆడ పిల్లల మాదిరిగా మగ పిల్లలు బయటకు వెళ్లినపుడు జాగ్రత్తగా ఉండాలని తలిదండ్రులు తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. పలువురు సభ్యులు సూచనల మేరకు గిరిజనేతరులకు గిరిజన కులధృవీ కరణ పత్రాలు జారీ చేయకుండా జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలు పి. ఎం. సూర్యఘర్ ఉచిత సోలార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ రహదారి నిర్మాణంలో గ్రామీణ రహదారులు దెబ్బతినకుండా జాతీయ రహదారి అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అరకువ్యాలీలో రక్త నిధిని ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పాడేరులో డ్రగ్ స్టోరు ఏర్పాటు చేస్తామన్నారు.అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజారాణి మాట్లాడుతూ ఎంపి లాడ్స్ నుండి 11 అంబులెన్సులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అరకు ఏరియా ఆసుపత్రిలో ప్రిడియాట్రిషియన్లను నియమించాలన్నారు.

మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం ఎం. ఎల్. ఎ. కె. ఎస్. ఎన్. ఎస్. రాజు మాట్లాడుతూ సబ్ ప్లాన్ మండలాల గిరిజనులకు ఐటిడి ఏ ఫలాలను అందించాలని కోరారు.

పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ జి. ఓ నెం. 3కి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. 1/70 చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని చెప్పారు.అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అక్రమ కట్టడాలు నిర్మూలించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సికిల్ సెల్ ఎనిమియా వంశపారపర్యంగా సంక్రమిస్తుందని సికిల్ సెల్ ఎనిమీయాపై గిరిజనులకు అవగాహన కల్పించాలని చెప్పారు.ముందుగా ఐటిడి ఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గర్భవతరులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన మంత్రి చేతుల మీదగా నిర్వహించారు.ఈ సమావేశంలో ఎం ఎల్సి కుంభా రవిబాబు, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర, అనకాపల్లి కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఐటిడి ఏ ఇంచార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి ఎఫ్ ఓ పివి సందీప్ రెడ్డి, ఆర్టీసి చైర్మన్ దొన్నుదొర, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, వి. ఎస్. ప్రభాకరరావు, వివిద శాఖల జిల్లా అధికారులు, 11 మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు తాహాశీల్దారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాను సందర్శించిన వ్యవసాయ అధికారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** జాతీయ ఆహార భద్రత పథకం- వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా అనకాపల్లి జిల్లా కి 21 మల్టీ క్రాప్ త్రేషర్ యూనిట్లు రావడం జరిగింది. ఒక్కొక్క యూనిట్ కాస్ట్ ధర 2, 80,000 రూపాయలు. దీనికి జనరల్/బీసీ కేటగిరీకి 80,000 ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు లక్ష రూపాయలు చొప్పున సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు వెరిఫికేషన్ లో భాగంగా మంగళవారం అనకాపల్లి జిల్లాను వ్యవసాయ శాఖ కమిషనరేట్ నుంచి సంబంధిత అధికారులు రైతులకు సరఫరా చేసిన యూనిట్లను తనిఖీ చేసి ఉన్నారు. వెరిఫికేషన్ టీంలో సంబంధిత మండల వ్యవసాయ అధికారులు యూనిట్ తీసుకున్న రైతులు అనకాపల్లి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. కమిషనరేట్ నుండి వచ్చిన ప్రత్యేక అధికారులు రైతులతో సంభాషించి వారినుంచి వివరాలను తెలుసుకొని ఉన్నారు. వారు చెప్పిన సమాధానానికి గాను సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజన్లోని అనకాపల్లి, కసింకోట, మునగపాక, పరవాడ మండల వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా చోడవరం, బుచ్చయ్యపేట, ఎలమంచిలి, అచ్యుతాపురం , పాయకరావుపేట, నర్సీపట్నం, దేవరపల్లి మండలాలను కూడా సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ నుండి ఏడిఏ శశిధర్ రెడ్డి, ఏవో సురేష్ బాబు, అనకాపల్లి వ్యవసాయ శాఖ నుండి అనకాపల్లి మండలం వ్యవసాయ అధికారి రంగాచారి, టెక్నికల్ ఏవో గాయత్రి పాల్గొన్నారు.

## టింపనీ రన్నింగ్ పోటీలో విజేతగా నిలిచిన మోక్షిత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సుమారు పదివేల మంది విద్యార్థులు కలిగిన టింపనీ పాఠశాలల రన్నింగ్ రేస్ పోటీలలో తొమ్మిదో తరగతికి చెందిన శేఖరమంత్రి మోక్షిత్ విజేతగా నిలిచాడు. మంగళవారం ఉదయం ధరిత్రీ దినోత్సవాన్ని పురస్క రించుకొని విశాఖ బీచ్ రోడ్డు లో నిర్వహించిన మారథాన్ పోటీలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఏడు , ఐదు , మూడు కిలోమీటర్ల లకు సంబంధించిన పోటీలలో 5 కే ఎం ఛాంపియన్ గా నిలిచి 5000 రూపాయల బహుమానాన్ని, ప్రశంసా పత్రాన్ని ముఖ్య అతిథి నగర పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్వీకరించాడు. గతంలో కూడా పాఠశాల స్పోర్ట్స్ మీట్లో మోక్షిత్ అతని సోదరుడు ప్రీతమ్ శేఖర మంత్రి, ఇరువురు కలిసి 20 పథకాలు సాధించారు. ఈ సందర్భంగా శేఖరమంత్రి సోదరులు ఇరువురిని పాఠశాల యాజమాన్యం తరపున అకడమిక్ డైరెక్టర్ వందన అబ్రహం అభినందించారు.

## ఈ నెల 30 న పోలిసెట్ పరీక్ష

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ఈ నెల 30 న పోలిసెట్ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి తెలిపారు. మంగళవారం అయన ఛాంబర్ లో పోలిసెట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 8083 మంది అభ్యర్థులు 23 కేంద్రాల్లో హాజరు కానున్నారని, విజయనగరం లో 9 కేంద్రాలు, బొబ్బిలిలో 6 కేంద్రాలు , గజపతినగరం లో 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల కు అవసరమగు బస్సు లను ఏర్పాటు చేయాలనీ ఆర్.టి.సి వారికీ తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖాదికారులకు సూచించారు. వేసవి ని దృష్టి లో పెట్టుకొని పరీక్షా కేంద్రాల వద్ద ప్రధమ చికిత్స కు అవసరమగు మందులను, ఓ.ఆర్.ఎస్ పాకెట్లను ఏర్పాటు చేయాలనీ డి.ఎం.హెచ్.ఓ కు ఆదేశించారు. రెవిన్యూ అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలనీ, డి.ఈ.ఓ కు, పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమీషనర్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలనీ పోలీస్ శాఖ వారికీ సూచించారు. ఈ సమావేశం లో ఆర్.టి.సి. విద్యుత్, పోలీస్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాయితీని వినియోగించుకున్న లైన్స్ క్యాన్సర్ హాస్పటల్

### జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లింపు దారులు తమ ఆస్తి పన్నును ఒకేసారి చెల్లించిన యడల 5 శాతం రాయితీను రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందున విశాఖపట్నం లైన్స్ క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం తమ ఆస్తి పన్నును 5 శాతం రాయితీను వినియోగిం చుకుని తమ ఆస్తి పన్ను చెక్కును రూ. 1,14,239/- లు అందించిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఆస్తి, ఖాళీ జాగా పన్నుపై రాయితీని లైన్స్ క్యాన్సర్ హాస్పిటల్ వారు వినియోగించుకొని ఆస్తి పన్ను చెల్లించారని వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, తమ ఆస్తి పన్నులను చెల్లించి 5 శాతం రాయితీ పొంది విశాఖ నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం రాయితీ 2025 ఏప్రిల్ 30తో ముగుస్తుం దని, అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఆస్తిపన్నుపై వడ్డీపై రాయితీను 50 శాతం 2025 ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించినందున ఆస్తి, ఖాళీ జాగా పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ తెలిపారు.

ఆస్తి పన్ను చెల్లింపుదారులు తమ ఆస్తి పన్నును ఆన్లైన్ ద్వారా గాని, జీవీఎంసీ అన్ని సౌకర్యం కేంద్రాల్లో, సంబంధిత బ్యాంకుల్లో, సచివాలయాలలో క్రెడిట్, డెబిట్, యూపీఐ, నగదు, చెక్కుల ద్వారా పన్నులు చెల్లించుకునే సౌకర్యాన్ని వినియోగించుకొని విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# సెవెంత్ డే స్కూల్‌లో ధరిత్రి దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఉన్న సెవెంత్ డే అడ్వంటిస్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ కుమార్, టీచర్లు, విద్యార్థి, విద్యార్థినులతో ధరిత్రి ఉత్సవంలో మాట్లాడుతూ లి"మీ తల్లిని, మన పుడమి తల్లిని జాగర్తగా చూసుకోండి"లి అని, అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరీక్షించు కుంటే మొత్తం ప్రపంచం మారిపోతుందని సూచనలు చేశారు.

ఈ సందర్భంగా లిలక్ష్మణ ఫలం ప్రజలను కేన్సర్ వ్యాధి నుండి రక్షించే సంజీవనిలి అని వివరించి, నాలుగు లక్ష్మణ ఫలం ఔషద మొక్కలను నాటించి. వాటిని నాటిన నాలుగు బృందాలకు వాటిని కాపాడే భాధ్యతను అప్పజెప్పి, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ గారిని వాటి పర్యవేక్షణ భాధ్యత తీసుకోమని కోరడం, ఆయన ఆనందంగా ఒప్పు కోవడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మా తల్లిని, తల్లి లాంటి ధరణిని కాపాడుకుంటాం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది

ప్రతి విద్యార్థిలో ఒక అద్భుతమైన శక్తి ఉంటుందని, మీరే ఈ దేశానికి, ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తారని, మిమ్మల్ని మీరు తక్కువ అంచనా వేసుకో వద్దులి అని, విద్యార్థి దశలో ఏర్పడిన బంధాలు శాశ్వతమైనవి వాటిని పదిలంగా కాపాడుకోవాలని సూచించారు. తను సెయింట్ పీటర్స్ స్కూల్లో చదువుకున్నాను అని ఈ మద్యే 1974వ సంవత్సరంలో 10వ తరగతి చదువకున్న 52మందితో తమ గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్స్ చేసుకున్నామని మీరు కూడా నిత్యం మీ మిత్రులతో ఉన్న బంధాన్ని పదిల పరచుకుని నిత్యం ఒకరికి ఒకరు సాయం చేసుకోవాలని సలహా ఇచ్చారు.

విద్యార్థులకు నన్ను పరిచయంచేస్తూ జనసేన పార్టీకి మాత్రమే పర్యావరణ విభాగం ఉందని పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ ఉందని విద్యార్థులకు చెప్పడం ఆనందం కలిగించే విషయం అని చెప్పారు.

# తెలుగుదేశంలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి స్థానిక కమిటీలలో చోటు

### టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ వాసిరెడ్డి ఏసుదాసు



**వి.మాడుగుల (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి స్థానిక కమిటీలలో చోటు ఉంటుం దని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాకినాడకు చెందిన వాసిరెడ్డి ఏసుదాసు రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడిగా ఉన్న ఆయనను మాడుగుల నియోజకవర్గ అబ్జర్వర్ తెలుగుదేశం పార్టీ నియమించిన ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి ముందుగా మండల స్థాయి కమిటీలు మరియు స్థానిక కమిటీలు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి మహానాడులో రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకు నెలాఖరిలోగా ఈ కమిటీలన్నీ పూర్తి చేస్తామని ఏసుదాసు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నలభై మూడు సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న పార్టీగా నిలదొక్కుకుంటూ, స్వచ్ఛందంగా కోటి మంది సభ్యత్వాలు గల పార్టీగా కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈసారి ప్రత్యేకంగా మహానాడు కార్యక్రమం కడపలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మాడుగుల మండలం 29 పంచాయతీలకు గాను గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కమిటీలో 12 మంది సభ్యులు తో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిటీలను పూర్తిచేసుకుని కడపలో జరగబోయే మహానాడును విజయవంతం చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, కేజే పురం ఎంపీటీసీ బీశెట్టి శ్రీను, అలమండ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్యబాబు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్): -** మంగళగిరి లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు పాల్గొని వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు అర్జీలు స్వీకరించి హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తామని అర్జీదారునికి హామీ ఇచ్చారు. అనంతపురం, అన్నమయ్య, పశ్చిమ గోదావరి, కడప జిల్లాల నుంచి వచ్చిన అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి తాతయ్యబాబు కృషి చేశారు.

## రామ నామంతో మారుమోగిన గ్రామాలు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలో శ్రీరామరక్ష రథయాత్ర మంగళవారం రాంబిల్లి మండలంలో ప్రారంభమైంది. విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పదవ రోజుకు చేరిన రథయాత్రను ఎలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పీలా రామకుమారి గారు ప్రారంభించారు. ఆర్ నర్సాపురం,కృష్ణం పాలెం, సంతపాలెం, అప్పన్నపాలెం కొండవారిపాలెం గ్రామాలు రామ నామంతో మారుమోగాయి. కోలాటాలు తప్పుడు గుళ్ళు,హరి భజనలు, సేవ గరిడిలు అందరినీ ఆకర్షించాయి. మరొక ఐదు రోజులు పాటు రాంబిల్లి మండలంలో రథయాత్ర సాగుతుందన్నారు. రాజాన సన్యాసినాయుడు, వర్మగారు, వరాహ గోవిందరెడ్డి, కొల్లి అప్పారావు, పప్పు ఈశ్వరరావు, చింతకాయ రాజు,సర్పంచులు ,ఎంపిటిసిలు, పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వివాహితను కుటుంబ సభ్యులకు అప్పగించిన ఏఐటీయూ సిబ్బంది




**విశాఖపట్నం (విశాఖ సమాచారమ్):-** రైల్వే స్టేషన్ నుంచి రెస్క్యూ చేసిన వివాహిత లలితను ఎట్టకేలకు కుటుంబ సభ్యులను రప్పించి అప్పగించారు. ఈ నెల 19 వ తేదీన రైల్వే పోలీసులు లలితను గుర్తించి ఏయూటీడి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. లలితది డి.కేశవరం, మండపేట మండలం, కోనసీమ జిల్లా. అప్పటికే అన్నవరం పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కంప్లయింట్ నమోదయింది. లలితకు కౌన్సిలింగ్ ఇచ్చి వివరాలడిగితే తన తమ్ముడు శివన్నారాయణ ఫోన్ నెంబర్ చెప్పింది. అతన్ని వెంటనే రప్పించి లలితను క్షేమంగా అప్పగించడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దండ పురంలో ప్రపంచ దరిత్రీ దినోత్సవం జరిగిందని ప్రధానోపాధ్యా యులు దంతంశెట్టి సత్యారావు తెలియజేశారు.

ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పట్ల అవగాహనని సాంకేతిక విధానాల ద్వారా పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రపంచ ధరిత్రి దినోత్సవం జరుపుకోవడం మరియు ప్రతి వ్యక్తి ఆనందకరమైన ఆరోగ్యకరమైన జీవనములో పర్యావరణం ప్రధాన పాత్ర పోషిస్తుందని, పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన పెంపొందించడానికి విద్యార్థులకు పాఠశాలలో పర్యావరణం పట్ల ప్రాధాన్యత తెలియజేయడానికి ఏర్పాటు చేసినవే ఈకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ అంటే ప్రతి విద్యార్థి ప్రతి పౌరుడు పర్యావరణం కోసం జీవించడం నేర్చుకోవాలి అని అర్థం అని ప్రధానోపాధ్యాయులు ఉద్బోధించారు పాఠశాల బయాలజీ ఉపాధ్యాయిని శ్రీమతి సీతా కుమారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలోని మొక్కలను గుర్తించి వాటికి క్యూ ఆర్ కోడ్స్ తయారు చేశారు. ఈ కోడ్స్ ఎవరైనా స్కాన్ చేస్తే మొక్క యొక్క వివరాలన్నీ కనబడతాయి. సాంకేతిక విధానాలు మరియు పర్యావరణ విద్యను సమ్మిళితం చేయడం విద్యార్థులకు ప్రకృతి గురించి జ్ఞానము అలాగే వారి సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి మాత్రమే కాకుండా పర్యావరణం పట్ల భావి భారత పౌరులు బాధ్యత గుర్తించినట్లు అవుతుందని ఈ సందర్భంగా పాల్గొన్న ఉపాధ్యాయినులు శ్రీమతి సూర్య విష్ణమ్మ, శ్రీమతి ఉమాదేవి, శ్రీమతి డైమండ్ , శ్రీమతి హరిత కుమారి ఉపాధ్యాయులు శేఖర్ మాస్టారు, నీలకంఠ కుమార్ మాస్టారు, మనోజ్ కుమార్ మాస్టారు, వెంకటేశ్వరరావు మాస్టారు తెలియజేశారు.

# ముగిసిన ఏడవ పోషణ్ పక్వాడ ప్రచారం

**విజయవాడ, ఫిబ్రవరి, (పీఐబీ):-** వార్షిక పోషకాహార అవగాహన ప్రచార కార్యక్రమం, ఏడవ పోషణ్ పక్వాడ రాష్ట్రవ్యాప్తంగా వందలాది కార్యక్రమాలతో ఈరోజు ముగిసింది. పిల్లలు మరియు మహిళల్లో ఆరోగ్యకరమైన మరియు పౌష్టికాహార వినియోగం ప్రోత్సహించడానికి 15 రోజుల ప్రచారం ఏప్రిల్ 8న ప్రారంభమైంది. ఈ ఏడాది, శిశువుల అభివృద్ధికి కీలకమైన కాలంగా శిశువుల జీవితంలోని మొదటి 1000 రోజులపై అవగాహన కల్పించడం ప్రత్యేక లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు జరిగాయి.

పోషణ్ అభియాన్‌లో భాగంగా, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క క్షేత్ర ప్రచార విభాగం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ద్వారా కోడుమూరు, గుత్తి , రాజనగరం, నెల్లూరు, తిరువూరు, పెడన, రావిపాడు, కాకినాడ, అనకాపల్లి మరియు విశాఖపట్నం వంటి కేంద్రాలలో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖతో సమన్వయంతో ప్రైవేట్ రిజిస్టర్డ్ ట్రూప్స్ (%లా = ు%లు) ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. సమగ్ర శిశు అభివృద్ధి సేవల (%×జ ఐ ూ%) సమన్వయంతో సీబీసీ యొక్క ట్రూప్స్ అంగన్‌వాడీ కేంద్రాలలో సాంస్కృతిక, పాటలు, వీధి-నాటకం మరియు తోలుబొమ్మలాట ప్రదర్శనను నిర్వహించాయి.

పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడంలో మరియు ఈ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో ఆరోగ్యకరమైన పోటీని సృష్టించడానికి మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉత్తమ ప్రదర్శన చేసిన తొలి వెయ్యి పంచాయతీలకు లక్ష రూపాయలను ప్రోత్సాహకంగా ప్రకటించినట్లు పిఆర్‌టిలు మరియు ఐసిడిఎస్ అధికారులు పంచాయతీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం కింద, మెరుగైన వ్యక్తిగత ప్రయోజనాలను పొందడానికి పోషన్ ట్రాకర్ వంటి యాప్‌లను ఉపయోగించాలని కేంద్రం లబ్ధిదారులకు ఈ ప్రదర్శనల ద్వారా విజ్ఞప్తి చేసింది. లబ్ధిదారుల అభిప్రాయాలను పరిగణించి సుపోషిత్ గ్రామ పంచాయతీలను ప్రకటించడంలో మరియు అత్యుత్తమ ప్రదర్శనచేసిన వివిధ గ్రామాల పురోగతిని పర్యవేక్షించి పంచాయతీలకు ప్రోత్సాహకాలను ప్రకటించడంలో కూడా పోషన్ ట్రాకర్ సహాయపడుతుంది.

పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు మరియు జీవనశైలిపై సందేశాలను వ్యాప్తి చేయడం ద్వారా అంగన్‌వాడీ స్థాయిలో రోజువారీ పోషన్ పక్వాడా ప్రచారాలలో పాల్గొనడానికి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, గుంటూరు, నెల్లూరు మరియు కర్నూలు క్షేత్ర కార్యాలయాల పరిధిలో సీబీసీ చురుకైన పాత్ర పోషించింది. తోలుబొమ్మలాట ద్వారా ప్రదర్శన చేసిన శ్రీ బాలాజీ నిలయం ఆర్ట్ పెర్ఫార్మెన్స్ కమిటీని కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ సగిలి షాన్ మోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు ఉత్పాదక సంఘాల ద్వారా విత్తనాభివృద్ధి



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** రైతు ఉత్పాదక సంఘాల ద్వారా ఉత్తరకోస్తాలో విత్తనాభివృద్ధి చేయాలని పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి సత్యనారాయణ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతున్న ఉత్తరకోస్తా పరిశోధన మరియు విస్తరణ సలహామండలి సమావేశములో రెండవ రోజు మంగళవారం విత్తన అభివృద్ధి మీద చర్చ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పివి సత్యనారాయణ మాట్లాడుతూ, ఉత్తరకోస్తా జిల్లాల్లో ముఖ్యంగా అనకాపల్లి, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు కావలసిన వరి, నువ్వులు, వేరుశెనగ, గోగు, కట్టె జనుము, చిరుధాన్యాలకు రైతులే ఉత్పత్తి దారుల సంఘాలుగా తయారై, విత్తనాభివృద్ధి చేసుకొని అవసరమయిన విత్తనం తయారు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న కమతాలకు జపాన్, చైనా పనిముట్ల నమూనాలు, యాంత్రికరణ వాడాలన్నారు. అనంతపురం నుంచి వచ్చిన డాక్టర్ విజయశంకబాబు మాట్లాడుతూ, జిల్లా లలో ఉన్న చెరువులన్నిటి నుండి చెరువు మట్టిని పొలంలో వాడాలని సూచించారు. నేలలో చిసెల్ నాగలితో వేసవి దుక్కులు దున్నాలని చెప్పారు. రాష్ట్ర వరి ప్రధాన శాస్త్రవేత్త " డా" యు. గిరిజారాణి మాట్లాడుతూ, సన్న రకాలు మరియు మధ్యస్థ మినికిట్ రకాలు ఆర్జి ఎల్ 7034, 7039 రానున్న రోజుల్లో రాగోలు పరిశోధనా స్థానం నుండి అందుబాటులోకి వచ్చే అవకాశముందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువు వేసి మాత్రమే తొలకరిలో పరి సాయం చేయాలని సూచించారు. చౌడు భూములలో అయితే యం.సి.యం రకాలను వాడుకోవాలని చెప్పారు. ఇంకా ఈ సదస్సులో రాష్ట్ర స్థాయియి పప్పు జాతుల ప్రధాన శాస్త్రవేత్త డా. డి. మోహన్ రెడ్డి, నూనెగింజలు ప్రధాన శాస్త్ర వేత్త డె". వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయా పంటల దిగుబడి పెంచేందుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి విటి. రామారావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా? పాత్రో, డా. కె. లక్ష్మణ తో, నాలుగు జిల్లాల నుంచి ఎ.డి.ఎ లు, వ్యవసాయ మరియు అనుబంధరంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

2nd pages.qxd 4/22/2025 8:29 PM Page 8






# ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం.. రాజస్థాన్ రాయల్స్‌పై ఆరోపణలు



ఐపీఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ అంశం కలకలం రేపుతుంది. ఏప్రిల్ 19న రాజస్తాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఫిక్స్ అయ్యిందని ఆరోపణలు వస్తున్నాయి. ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ తాత్కాలిక కమిటీ కన్వీనర్ జైదీప్ బిహానీ ఆరోపించాడు. సులువుగా గెలవాల్సిన మ్యాచ్‌లో రాయల్స్ అనూహ్యంగా ఓటమిపాలైందని ఆయన అన్నాడు.

ఈ మ్యాచ్‌పై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు నుంచి రాయల్స్ కదలికలపై అనుమానాలు ఉన్నాయని తెలిపాడు. అంతకుముందు రాజస్థాన్-ఢిల్లీ మ్యాచ్‌పై కూడా అనుమానాలు వ్యక్తం చేశాడు. ఆ మ్యాచ్‌లో కూడా రాయల్స్ గెలిచి ఉండాల్సిందని అన్నాడు. రాయల్స్ యాజమాన్యం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌ను పూర్తి పక్కకు పెట్టడం మరిన్ని అనుమానాలకు తావిస్తుందని తెలిపాడు.

2013 సీజన్‌లో రాయల్స్ ఆటగాళ్లు స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన విషయాన్ని ప్రస్తావించారు. సహ యజమాని రాజ్ కుంద్రా బెట్టింగ్‌కు పాల్పడటంతో 2016, 2017 సీజన్లలో రాయల్స్‌పై నిషేధం విధించారన్న విషయాన్ని గుర్తు చేశాడు. అప్పట్లో రాయల్స్‌తో పాటు చెన్నై సూపర్ కింగ్స్‌పై రెండు సీజన్ల నిషేధం విధించారు.

జైదీప్ ఆరోపణలు ఎలా ఉన్నా, ఏప్రిల్ 19న జరిగిన రాజస్తాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌పై సగటు క్రికెట్ అభిమానికి కూడా చాలా అనుమానాలు ఉన్నాయి. సులువగా గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో రాయల్స్ ఓడిపోవడాన్ని చాలా మంది ఫ్యాన్స్ నమ్మలేకపోతున్నారు. ఆ మ్యాచ్‌లో రాయల్స్ గెలుపుకు చివరి ఓవర్‌లో కేవలం 9 పరుగులే అవసరమయ్యాయి. చేతిలో వికెట్లు కూడా ఉన్నాయి.

క్రీజ్‌లో విధ్వంసకర ఆటగాళ్లు ధ్రువ్ జురెల్, హెట్‌మైర్ ఉన్నారు. అయినా రాయల్స్ చివరి ఓవర్‌లో 6 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తీవ్ర ఉత్కంఠ నడుమ చివరి ఓవర్‌ను ఆవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడో బంతికి డేంజరెస్ హెట్‌మైర్‌ను ఔట్ చేసి లక్నోకు గెలుపుపై ఆశలు రేకెత్తించాడు.

ఇక్కడ ఆవేశ్ ప్రతిభను ముమ్మాటికి ప్రశంసించాల్సిందే. 18వ ఓవర్‌లోనూ అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అప్పటికే క్రీజ్‌లో పాతుకుపోయిన యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్‌ను ఔట్ చేశాడు. జనాలు ఆవేశ్ టాలెంట్‌ను ప్రశంశిస్తూనే, ఎక్కడో ఏదో తేడా కొడుతుందని అనుకుంటున్నారు.

# మా బౌలింగ్ బాగుంది

## బ్యాటింగే మెరుగుపడాలి: అజింక్య రహానే



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సోమవారం గుజరాత్ టైటాన్స్)తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 39 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ముందు 199 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో కేకేఆర్ 8 వికెట్లు నష్టపోయి 159 పరుగులకే చేతులెత్తేసింది. ఈనేపథ్యంలో మ్యాచ్ అనంతరం కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ వాస్తవానికి ఇది తాము గెలవాల్సిన మ్యాచ్ అన్నారు.

'నిజానికి 199 పరుగుల లక్ష్యాన్ని మేం ఛేదిస్తాం అనుకున్నాం. మా బౌలింగ్ విభాగం బాగానే పని చేసింది. మా జట్టు ఓపెనింగ్ సరిగా లేదు. ఈ టోర్నమెంటంతా ఇలాగే ఇబ్బంది పడుతున్నాం. మేం మా తప్పుల నుంచి సాధ్యమైనంత తొందరగా నేర్చుకోవాల్సి ఉంది. అలాగే.. ఈ పిచ్ కాస్త నెమ్మదిగా ఉంది. మేం ఎప్పుడైతే బౌలింగ్‌కు దిగామో అప్పుడు ప్రత్యర్థి జట్టును 200 లేదా 210లోపు కట్టడి చేయాలనుకున్నాం. మేం మరింత మెరుగ్గా బ్యాటింగ్ చేసి ఉంటే బాగుండేది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో మేం తేలిపోయాం. చక్కటి ఓపెనింగ్ భాగస్వామ్యాలు కూడా నమోదు చేయలేకపోతున్నాం. మా బౌలర్ల గురించి నాకు ఏ చింతా లేదు. ప్రతి మ్యాచ్‌కూ వారు రాటుదేలుతున్నారు. ఫీల్డింగ్‌లోనూ మరింత మెరుగ్గా ఉంటే.. కనీసం 15 నుంచి 20 పరుగులు ఆపి ఉండేవాళ్లం. కానీ మా సభ్యులు ఫీల్డింగ్‌పై చక్కగానే దృష్టిపెడుతున్నారు' అని రహానే తమ జట్టు బ్యాటింగ్ వైఫల్యాల గురించి కుండ బద్దలు కొట్టారు.

'మేం ఈ మ్యాచ్‌లో ఆధిపత్యం చెలాయించాం. కానీ గెలవడమే ముఖ్యం. మంచి టీమ్‌లకు ఈ విషయం చక్కగా తెలుస్తుంది. ఈ పొట్టి ఫార్మాట్‌లో చక్కటి ప్రదర్శన చేయడం సవాళ్లతో కూడుకున్నదే. మేం కొన్ని పరుగులు ఎక్కువ చేశాం కాబట్టి విజయం సాధించాం. ఈవిషయంలో మేం మావంతు పాత్ర చక్కగా పోషించాం' అని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్‌గిల్‌అన్నాడు.

# 2026 ఆస్కార్ వివరాలు..

## ఈసారి ఏఐ చిత్రాలకు కూడా అవార్డు




**ఇంటర్నెట్ డెస్క్:** సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది. ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది.

ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.

**ఏఐ చిత్రాలకు కూడా ఆస్కార్!**

చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటుందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీపడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.

ఇక అకాడమీ 'స్టంట్ డిజైన్' () జాబితాలోనూ అవార్డులు ఇవ్వనున్నట్లు ఇటీవల అధికారికంగా వెల్లడించిన విషయం తెలిసిందే. 2027 నుంచి విడుదల కానున్న చిత్రాలను ఈ జాబితాలో ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు.

# భారీ ప్రాజెక్ట్‌గా 'మహాభారతం'..

## ఆసక్తికర విషయాలు పంచుకున్న ఆమిర్ ఖాన్



**ఇంటర్నెట్ డెస్క్:** 'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ న్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటున్నట్లు వెల్లడించారు.

""మహాభారతం'ను ) నేటితరానికి అందించాలనేది నా కల. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించాను కుంటున్నాను. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేను" అని తెలిపారు.

ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. "దీని విషయంలో బాధ్యతతోపాటు భయం కూడా ఉంది. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్‌తో భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటున్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నా" అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ ) దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

# ఏడాదికి ఒకసారి మాత్రమే పూషించే పుష్పం

## ఇసుక నేలల్లో బాగా పెరిగే "మే. పుష్పాలు"



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** మన్య ప్రాంతంలో ఏడాదికి ఒకసారి కనిపించే/వికసించే మే పుష్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇది చూడటానికి అందంగా గుండ్రని ఆకారంతో బంతిలా కనిపిస్తుంది. దీంతో ఈ పుష్పాన్ని చూసినవారు, చూసిందే తడవుగా దీని అందానికి ఆకర్షితులు కావాల్సిందే. వివరాలు పరిశీలిస్తే :మన్య ప్రాంతంలో కనిపించే పుష్పాలలో మే ఫ్లవర్ ఒకటి. దీనిని ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ ( స్కాన్డాక్సిస్ మల్టీ ఫ్లవర్స్,) చూడ్డానికి ఎర్రని బంతిలా, చూపరులను ఆకట్టుకొనేలా ఉంటుంది. మే నెలలో మాత్రమే వికసించటం దీనికి " మే పుష్పం" అని పేరు వచ్చింది. ఈ పుష్పాలు అందంగా ఉండడంతో మన్యవాసులు ఈ పుష్పాలను గృహాల ముందు, ఇంటి పరిసరాలలో ఎక్కువగా పెంచేందుకు ఇష్టపడతారు. ఈ పుష్పాలు ఏడాదికి ఒకసారి మాత్రమే కనిపిస్తుంది. ఈ మేరకు సాధారణంగా ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్, మే నెలల్లో మాత్రమే ఈ పుష్పం పూస్తుంది. కనుకనే దీనిని మే పువ్వు లేదా మే పుష్పం, మే ఫ్లవర్ గా పిలుస్తారు.ఇది లిల్లీ జాతికి చెందిన దుంప రకం మొక్క. ఒక్కసారి నేలలో పాతితే అది చనిపోవడం అంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూనే ఉంటుంది. ఎంత వేడిగా ఉంటే అంతగా ఇది పూలతో వికసిస్తుంది. మే ఫ్లవర్ వికసించడానికి మొగ్గ పువ్వుగా విచ్చుకోవడానికి సుమారు ఇరవై రోజులు సమయం పడుతుంది. ఒకటిన్నర నుంచి రెండ డుగుల వరకు ఎత్తు ఉండే ఈ మొక్క తక్కిన కాలం అంతా పచ్చని వెడల్పాటి ఆకులతో అలరిస్తుంది. అందుకే దీనిని ల్యాండ్ స్కేపుల్లో అంచులకు వాడతారు. దీనిని బొకేలలో వాడరు. కానీ కట్ ఫ్లవర్ మాదిరిగా ఫ్లవర్ వాజ్ లో పెట్టుకోవడానికి చాలా బాగుంటుంది. ఈ పుష్పం దుంపకు ఒక పువ్వు మాత్రమే పూస్తుంది.ఎక్కువ పూలు కావాలంటే అన్ని దుంపలు నాటుకోవాల్సిందే. దీనికుండే మరో ప్రత్యేకత ఏమిటంటే దుంపలు ఎంత పాతవయితే పువ్వు పరిమాణం అంతగా పెరుగుతూ వస్తుంది. అంటే మొదటి ఏడాది చిన్న బంతిలా పూస్తే రెండు మూడేళ్ల తర్వాత పెద్ద పెద్ద పూలతో వికసిస్తుంది. ప్రతి ఏడాది దీని పరిమాణం పెరుగుతుంది. ఇసుక నేలల్లోఈ పుష్పాలు బాగా పెరుగుతుంది.రోజులో ఎండ నాలుగు గంటలు పాటు ఉండాలి. కట్ ఫ్లవర్ గా అలంక రించుకొంటే పొడవాటి ఫ్లవర్ వాజులలో దీనిని ఉపయో గించుతారు. కట్ చేసిన ఈ పుష్పాలు, అలంకరణ కోసం ఫ్లవర్ వాజ్ లలో ఉంచినట్లయితే వారం నుంచి పది రోజుల వరకు వాడిపోకుండా, అందంగా ఉంటాయి.

# బంగారుమెట్ట లో అగ్ని ప్రమాదం

## గడ్డివాము, పశువుల పాక దగ్ధం





**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని ఎల్బిపి అగ్రహారం గ్రామంలో సోమవారం జక్కాన నాయుడు చెందిన పశువుల పాక, గడ్డివాము అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అయ్యాయి. ఆకస్మాతుగా మంటలు చెలరేగడంతో చుట్టూ ప్రక్కల ఉన్న కొంత మంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించగా, మంటలను అదుపు చేయలేకపోయారు. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చెయ్యగా అగ్నిమాపక యంత్రం వచ్చి కొంత వరకు మంటలను అదుపు చేసింది. అప్పటికే జరగ వలసిన నష్టం జరిగిపోయింది.గడ్డి వాము, పశువుల పాక అగ్నికి అహుతి అయిపోయాయి. అగ్ని ప్రమాద భాదితులను తమరాన దాసు బృందం పరామర్శించింది. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో కీలకం : ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ నగరంలోని హిల్ నంబర్ 3, ఐటీ సెజ్‌లో ఉన్న సీడాప్ (ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) సెంటర్‌ను సందర్శించారు.

ఈ సందర్శనలో భాగంగా ఎంపీ శ్రీభరత్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన మరియు సీడాప్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థులతో చర్చించారు. ప్రస్తుతం 700 మందికి పైగా యువత ఈ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ "నేటి యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరం. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా అనేక శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నాయి. విద్యార్థులు ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు.

ఆయన కేంద్రంలో సరఫరా అవుతున్న భోజనాన్ని కూడా రుచి చూశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో అందిస్తున్న ఆహారం పోషకతతో కూడినదిగా ఉందని, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అంతేకాకుండా, విద్యార్థులంతా శిక్షణపై దృష్టి పెట్టి తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచిస్తూ, ముందు భవిష్యత్తు కోసం శ్రమించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సీడాప్ జాయింట్డైరెక్టర్ కళ్యాణి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండాడ రైతు బజార్ స్థల పరిశీలన

## రుషికొండ జంక్షన్ లో కళ్యాణ మండపానికి గంటా ఆదేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఎండాడ, సాగర్ నగర్ తదితర ప్రాంత ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ ఏర్పాటు చేయడానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. రైతు బజార్ స్థలాన్ని ఎంపిక చేయడం కోసం మంగళవారం ఎండాడ, సాగర్ నగర్ పరిసరాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. మెయిన్ రోడ్డులోని ఎం.కె.గోల్డ్ కోస్ట్ వెనుకనున్న స్థలంతో పాటు సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్ వెనకనున్న స్థలాన్ని కూడా సందర్శించారు. సాధ్యాసాధ్యాల గురించి చర్చించారు. రైతు బజార్ కు వచ్చే వారికి రోడ్డు, పార్కింగ్ వంటి సౌకర్యాల విషయంలో రాజీ ఉండకూడదన్నారు. ఎం.కె. గోల్డ్ కోస్ట్ వెనక ఖాళీగా ఉన్న పార్కు స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా వంటి వసతులు అభివృద్ధి చేయాలని సూచించారు. ఎండాడ మెయిన్ రోడ్డు పై వాహన రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు పక్కన అనధికార షాపులు నడిపే వాళ్లకు అక్కడే ఉన్న ప్రభుత్వ భూమిలో షాపింగ్ కాంప్లెక్ నిర్మించి ఇచ్చే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రుషికొండ జంక్షన్ లో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను తొలగించి అక్కడి ప్రజలు కోరుతున్నట్టుగా కళ్యాణ మండపాన్ని నిర్మించాలని చెప్పారు. గొల్లలపాలెం స్కూల్ ఆవరణలో ఉన్న తుపాను షెల్టర్ ను తక్షణమే తొలగించాలన్నారు. ఆర్డీఓ సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రస్థానంలో హంపి



**పుణె:** మహిళల గ్రాండ్‌ప్రి చెస్ టోర్నమెంట్లో కోనేరు హంపి టైటిల్ దిశగా సాగుతోంది. సోమవారం ఏడో రౌండ్లో ఈ భారత గ్రాండ్‌మాస్టర్ 55 ఎత్తుల్లో జు జినెర్ (చైనా)ను ఓడించింది. పొలీనా షవలోవా (రష్యా)తో పోరును ద్రోణవల్లి హారిక 43 ఎత్తుల్లో డ్రా చేసుకుంది. దివ్య దేశ్‌ముఖ్ 42 ఎత్తుల్లో బత్కుయుగ్ (మంగోలియా)పై విజయం సాధించగా.. అలీనా కలిన్‌స్కయా (రష్యా)తో వైశాలి పాయింట్ పంచుకుంది. మరో రెండు రౌండ్లు మిగిలున్న ఈ టోర్నమెంట్లో.. హంపి 5.5 పాయింట్లతో ముందంజలో ఉంది. దివ్య దేశ్‌ముఖ్ (5) రెండు, హారిక (3.5) నాలుగో స్థానాల్లో ఉన్నారు. వైశాలి (3) అయిదో స్థానంలో కొనసాగుతోంది.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com